26.11.1993 శుక్రవారం, 12 పేజీలు, సంపుటి: 64, సంచిక: 48, విడిప్రతి: రు. 2.00 లు

Regd. No. HNL. 18

జమీన్‌రైతు

జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి, స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు

నూతన దృశ్య సృష్టి
తక్కువ ధరలో ఎక్కువ మన్నికైన
PH: 234-46
PHILIPS
ఫిలిప్స్ టి.వి.లు
రేడియోలు - స్టీరియోలు
సేల్స్ & సర్వీస్ డీలర్స్:
SS పాయింట్
17/125 ట్రంక్ రోడ్ హోటల్ ...... ఎదురుగా నెల్లూరు

టర్నోవర్ ట్యాక్స్ దండగే అయింది; బ్రాందీ అంగళ్లే ఖజానాను నింపాలి!

ప్రభుత్వం దివాలా- ఉద్యోగుల విలవిల!

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారింది. ఖజానాలో పైసా కూడా లేదు. ఉద్యోగుల జీత భత్యాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎల్.ఐ.సి. వంటి ఆర్థిక సంస్థల వద్ద అప్పులు తీసుకుంటోంది. ఇదే పరిస్థితి మరింత కాలం కొనసాగితే రాష్ట్ర ప్రభుత్వం అంగడిని మూసేసి "దివాలా తీసినట్లు" ప్రకటించడం మినహా మరో గత్యంతరం కనబడటం లేదు. గతంలో అయితే అక్టోబర్, నవంబర్ మాసాల్లో సారా పాటల మూలంగా ఆరు వందల నుంచి ఎనిమిది వందల కోట్ల రూపాయల వరకు ప్రభుత్వ ఖజానాకు వచ్చేది. రాష్ట్ర ప్రభుత్వం సారాయి నిషేధం విధించడంతో వివిధ జిల్లాల్లోని ప్రభుత్వ ట్రెజరీలు వెల వెల బోతున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు వేతన సవరణ వల్ల రాష్ట్ర ఖజానా పై అదనంగా మరో 450 కోట్ల రూపాయలు భారం పడిందని రాష్ట్ర ప్రభుత్వం అంటోంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ముందుగానే ఊహించి వ్యాపారుల మీద టర్నోవర్ టాక్స్ విధించినా పెద్దగా ఫలితం కన్పించలేదు. టర్నోవర్ ట్యాక్స్ పై ప్రభుత్వం ఇస్తున్న వివరణలకు, వ్యాపార వర్గాలు చెబుతున్న లెక్కలకు పొంతన లేక ట్యాక్స్ వసూళ్లు దిన దిన గండంగా తయారయ్యాయి. టర్నోవర్ ట్యాక్స్ వల్ల ప్రభుత్వానికి నికరంగా ఎంత ఆదాయం వస్తుందన్న దాని పై నేటికీ స్పష్టత లేకుండా పోయింది. అక్టోబర్ నెలలో సారాయి పాటలకు బదులు చీప్ లిక్కర్‌ను మార్కెట్లో ప్రవేశ పెట్టి గల్లీ గల్లీకి బ్రాందీ అంగళ్లను తెరవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆశించి ఆ తర్వాత నాలుక కరుచుకుంది. ప్రస్తుతానికి చీప్ లిక్కర్‌ను వదిలేసి అడిగిన వాడికి లేదనకుండా బ్రాందీ షాపుల లైసెన్సులు ఇవ్వాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. బ్రాందీ షాపుల లైసెన్సు ఫీజుల మూలంగా వచ్చినంత వరకు రాబట్టుకోవాలన్నది రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా

కొరవ 8 పేజీలో

ఈ మంత్రులనింకా పదవిలో వుంచాలా?

రాష్ట్రంలో సారాయి నిషేధం తర్వాత 'కల్తీభూతం' అక్కడక్కడా ఒకటీ అరా ప్రాణాల్ని బలితీసుకుంటున్నా కడప జిల్లా మైదుకూరులో జరిగిన సంఘటనలో ఏకంగా 20 మందిని కబళించింది. రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి మైదుకూరు అసెంబ్లీ నియోజక వర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండటంతో ఈ సంఘటన ప్రాధాన్యం మరింత పెరిగింది. పైగా ఈ దారుణ సంఘటనకు మంత్రిగారి సమీప బంధువొకరు కారణమన్న ఆరోపణ కూడా వచ్చింది. మంత్రిగారి అండదండలతోనే మైదుకూరు ప్రాంతంలో ఈ కల్తీ యజ్ఞం నిరాఘాటంగా కొనసాగిస్తున్నారట. కాగా ఈ దారుణానికి రోడ్లు భవనాల శాఖ మంత్రి జె.సి. దివాకర్ రెడ్డి కారణమని కాంగ్రెస్ ఎంపి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి, ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఆరోపించటంతో

కొరవ 8 పేజీలో

ఒక మంత్రి
స్వయంగా
కల్తీసారా
వ్యాపారి;
ఇంకొక మంత్రి
ఆ వ్యాపారులకు
సహకారి?

మంచి చెడులు చెప్పే మంచి నేస్తం - వాణి పంచాంగం కాలెండర్

- ప్రింటింగ్ అందం - పంచాంగం శాస్త్రీయత
- అక్షరాల పొందిక - సరసమైన వెల
- సంపూర్ణ - సమగ్ర కాలెండర్ 'వాణి'
- గత పదేళ్లుగా వాణి కాలెండర్
- వాడుతున్న లక్షలాది తెలుగు వారికి
- మంచి చెడులు చెప్పే నేస్తం - 'వాణి' కాలెండర్

వ్యాపార సంస్థలు, పరిశ్రమలు, అంగళ్ల వారికి మీ సంస్థ పేరు ముద్రించి సరఫరా చేస్తాం. ఐదు వేలకు పైన ఆర్డరు చేస్తే ప్రత్యేక రిబేటు ఉంటుంది. వ్యవధి తక్కువగా ఉంది. ఈ రోజే ఆర్డర్ యివ్వండి. ఏడాది పొడుగునా సంతోష పడే మంచి నిర్ణయం తీసుకోండి.

వాణి ప్రింటింగ్ వర్క్స్
మధ్వపతివారి వీధి, నెల్లూరు - 524 001.
ఫోన్: 28876, 23565

జనవరి 1994 JANUARY

ఆది SUN	30	2	9	16	23
సోమ MON	31	3	10	17	24
మంగళ TUE		4	11	18	25
బుధ WED		5	12	19	26
గురు THU		6	13	20	27
శుక్ర FRI		7	14	21	28
శని SAT	1	8	15	22	29

Vani Printing Works, NLR. Ph: 28876

ఉత్తర క్రియలు

జననం :1911



మరణం: 1993

మా ఇంటిదీపం

శ్రీమతి బెజవాడ భూదేవమ్మ గారు

శ్రీ బెజవాడ రామరెడ్డి గారి ధర్మపత్ని - బుచ్చిరెడ్డిపాళెం

19-11-93 తేది శుక్రవారం పరమపదించింది. ఆమెలేని లోటు మాకు తీర్చలేనిది. వారి ఆత్మకు దైవసన్నిధిలో చిరశాంతికలుగాలని ప్రార్ధిస్తూ, శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

వారి ఉత్తర క్రియలు

30-11-93 తేది మంగళవారం శిలాప్రతిష్ఠ

1-12-93 తేది బుధవారం శిలోద్వాసన

నెల్లూరు, దర్గామిట్ట సావిత్రినగర్, Ist క్రాస్ రోడ్డులోని, మా ఇంటి నందు జరుగును. బంధు మిత్రులు తెలియగోరుతాము.

బెజవాడ రామరెడ్డి - భర్త

కొడుకులు- కోడళ్ళు: పట్టాభిరామరెడ్డి- సుజాత, సురేంద్రనాథ్ రెడ్డి- దేవసేన

కుమార్తెలు- అల్లుళ్ళు: మేనకూరు శ్రీదేవి- శ్రీనివాసులు రెడ్డి
మాగుంట పార్వతి - సుబ్బరామ రెడ్డి
చింతల పల్లి శ్రీలత- ద్విజింధర రెడ్డి

జమీన్‌రైతు

సారా విషం

సారా నిషేధం వల్ల ఏ ప్రమాదం ముంచుకొని వస్తుందని భయపడ్డామో, అది పిరుమక పడనే పడింది. చట్టపరంగా దొరికే చవక రకం మత్తు పదార్థం అదృశ్యమై పోవడంతో -ఖరీదైన బ్రాంది, విస్కీలు త్రాగలేక, మత్తుకు అలవాటు పడిన మనసును జోకొట్టుకోలేక దొరికిన చవకవారు కల్తీ లిక్కరు త్రాగి 20 మంది యమపురికి చేరుకున్నారు. కడప జిల్లా మైదుకూరులోని ఒక బ్రాంది అంగడిలో 21 తేది రాత్రి చీప్ లిక్కర్ త్రాగినా వంద మంది వరకు అస్వస్థులు కాగా, అందులో 20 మంది చనిపోయారు. త్రాగిన వారు, చనిపోయిన వారు అందరూ పేదలే. సారా నిషేధంతో ప్రభుత్వ సారాయి లభ్యం కాకపోవడం వల్ల బ్రాందీ అంగళ్లలో లభించే చీప్ లిక్కర్ పై ఆధార పడడం నిత్యకృత్యమై పోయింది. చీప్ లిక్కర్ అంటే రంగు కలిపిన నాటు సారాయి. రెక్టిఫైడ్ స్పిరిట్‌లో నీళ్లు కలిపి, రంగుపొడి చల్లి, సీసాల కెక్కించితే అది చీప్ లిక్కర్ అవుతుంది. స్పిరిట్‌లో నీళ్లు తగిన పరిమాణంలో కలపక పోయినా, నీళ్లు స్పిరిట్ బాగా మిక్స్ కాకపోయినా, వాడే రంగులు చెడిపోయి వుండినా, ఖాళీ సీసాలు మట్టి మశానంతో నిండి, శుభ్రం చేయకుండా నింపినా ఆ లిక్కర్ విషపూరితమౌ తుంది. కిక్కు బాగా ఎక్కడానికి ప్రమాద కరమైన రసాయనాలు, పెస్టిసైడ్లు కలిపే వారు కూడా వున్నారు.

వీటిలో ఏ కారణం వల్లనో మైదుకూరు సరకు విషతుల్యంగా మారింది; దాన్ని సేవించిన వారి ప్రాణాలు తీసింది. ఈ కల్తీ సారా సరఫరా చేసింది ఆరోగ్య మంత్రి శ్రీ రవీంద్ర రెడ్డికి అనుచరుడైన కుల్లాయి శెట్టి అనే సారా కాంట్రాక్టరు. ఆ అంగడి అతడి బంధువులదేనట. దొంగ తనంగా చీప్ లిక్కర్ తయారు చేయడంలో అతడి కతడే సాటి అట. డిమాండ్ పెరిగి, సీసాల్లో నింపే వ్యవధి కూడా లేక ఒక్కొక్కసారి బక్కెట్లలో స్పిరిట్, నీళ్లు పై పైన చేతులతో కలిపి, గ్లాసులలో ముంచి అందిస్తుంటాడట. ఇటువంటి నీచ వ్యాపారులకు రాజకీయ అండ, అధికారుల అవినీతి దన్ను వుండడం వల్లే ఈ ఘోరాలు జరుగుతున్నాయి. కల్తీసారా చావుల పట్ల స్థానిక ప్రజలలో అపరిమిత క్రోధావేశాలు పెల్లుబికి మంత్రులను కూడా చీపుర కట్టలతో సత్కరించడంతో ప్రభుత్వం ఆ ఒత్తిడికి తట్టుకోలేక కాంట్రాక్టర్‌ను అరెస్ట్ చేసి, న్యాయవిచారణకు ఆదేశించింది.

సారా నిషేధం, కల్తీ సారా చావులకు దారి తీయడం మనకు కొత్త కాదు; పాత అనుభవమే. ప్రజలలో త్రాగుడు వ్యసనం మానాలన్న మానసిక పరివర్తన రావాలే తప్ప చట్టపరంగా బలవంతపు ప్రయోగాలు చేస్తే ఇటువంటి విషఫలితాలే దాపురిస్తాయి. కల్తీసారా త్రాగి చచ్చిన వారి కంటే, ఆ ప్రాణాంతక వ్యాపారంలో భాగస్వాములుగా రాష్ట్రమంత్రులు వీధికెక్కడమే కడప దుర్ఘటన విశేషం. రోడ్ల మంత్రి శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి తాడిపత్రిలో చీప్‌లిక్కర్ తయారు చేయించి కడప, చిత్తూరు జిల్లాలకు సరఫరా చేస్తున్నారని; మంత్రి కావడంతో ఎక్సైజ్ అధికార్లు, కళ్లుమూసుకొని ప్రవర్తిస్తున్నారని కడప ఎంపీ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి ఆరోపించారు. స్వంత పార్టీ పార్లమెంటు సభ్యుడు చేసిన ఈ తీవ్రాతి తీవ్రమైన ఆరోపణకు ప్రతిస్పందించిన దివాకర రెడ్డి, రాజశేఖర రెడ్డిని హంతకుడిగా, బరైటీస్ గనులు దిగమింగిన వాడిగా అభివర్ణిస్తూ ప్రత్యారోపణ చేశాడు. రాజకీయ వాదులు తమ అధికారాన్ని, అంగబలాన్ని అడ్డుపెట్టుకొని ఎటువంటి నీచమైన కృత్యాలకు పాల్పడుతున్నారో. ఈ పరస్పర నిందారోపణల ద్వారా ప్రజలర్థం చేసుకోవచ్చు. సమాజ వృక్షాన్ని చెదపురుగుల్లాగా ఆశించి స్వస్త నాయకులున్నంత కాలం కల్తీ సారా చావుల వంటివి రోడ్డు ప్రమాదాల మాదిరి మన దిన చర్యలో భాగంగా మారితే ఆశ్చర్య పడనవసరం లేదు.

ఈ ఘోర, దారుణ దురంతం పై న్యాయవిచారణకు ఆదేశించి వూరకుంటే ప్రభుత్వ బాధ్యత తీరదు. ఇటువంటి దుర్ఘటనలు జరిగిన ప్పుడల్లా న్యాయవిచారణలు, ఇతర దర్యాప్తులు జరిపించడం, ప్రజలు ఆ సంఘటనను మర్చిపోయిన తర్వాత ఆ నివేదికలను బుట్ట దాఖలు చేయడం మామూలే. ప్రజలకు ప్రభుత్వం పై విశ్వాసం నిలవాలంటే ఆరోపణలకు గురైన మంత్రులను తక్షణం పదవి నుంచి తొలగించాలి. సిబిసిఐడి వంటి సంస్థల ద్వారా లోతుగా దర్యాప్తు జరిపించి దీనికి కారకులైన వారిని వెలికి తీసి కఠినంగా శిక్షించాలి. తమ లంచాల దాహంతో వ్యాపారులు ప్రజల ప్రాణాలతో చెలగాటాలాడే పరిస్థితి కల్పించిన ఎక్సైజ్ అధికార్లను క్రిమినల్స్‌గా ప్రకటించి జైళ్లలో తోయాలి. భవిష్యత్‌లో ఈ ఘోరాలు పునరావృతం కాకుండా అందరిలో బెదురు పుట్టించాలి. అంత కఠినంగా వ్యవహరించ గల్గితేనే ప్రభుత్వాన్ని ప్రజలు నమ్ముతారు. విజయభాస్కర రెడ్డి గారు సంకుచిత పార్టీ ప్రయోజనాల దృష్టితో కాకుండా విశాల ప్రజా ప్రయోజనం దృష్ట్యా ఆలోచించి నిర్ణయం తీసుకుంటారని ఆశిద్దాం!

జమీన్‌రైతు

26.11.1943

వెల 0-1-6

నెల్లూరు ముచ్చట్లు

జిల్లా బోర్డు మీటింగు మహోత్సవాహ్వాన పత్రిక

అయ్యా!

మార్గశిర శుద్ధ విదియ సోమవారమునకు సరియగు 29-11-43 తేది సాయంత్రం 3 గం.లకు 'బత్తాల' లగ్న పుష్కరాంశమున హెచ్చు ధరకు కొన్న జిల్లా బోర్డు భవనమున జిల్లాబోర్డు మీటింగు మహోత్సవం జరుగును. సభ్యులెల్లరు విచ్చేసి అధ్యక్షుల వారి యిష్ట ప్రకారం తలలాడించి, బత్తాల సత్కారమును స్వీకరించి, తమకు ప్రభుత్వం వారు అనుమతించిన దిన భత్యాలు వగయిరాల హెచ్చించు తీర్మానము పట్ల తమ అవ్యాజాను రాగమును కనుపరచి, ప్రజాభ్యుదయ కార్యాల పట్ల తమ సహజ ఉదాసీన భావమును వెల్లడించి, కళ్లు మూసుకొని తీర్మానములకు తల లెగరవేసి అధ్యక్షులను ఆనందింప జేయవలెనని కోరుచున్నాను.

ఇట్లు,
భవదీయ
"జమీన్‌రైతు"

తమరాక కెదురుజూచు--
- మిలిటరీ హోటల్ రామమూర్తి.
- కోమల విలాస్ నారాయణనాయర్.
- కిల్లీ దుకాణం పణికర్.

హిందూ మహమ్మదీయ గలాటా

గత 16 తేది కొత్తపాలు వద్ద మహమ్మదీయులు హిందువును కొట్టారని, 17 తేది ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఒక మహమ్మదీయుణ్ణి హిందువులు కొట్టారని, ఈ సందర్భంలో యిరుపక్షాలను పోలీసులు అరెస్టుచేసి జామీను కేసులు పెట్టారని, ప్రతాప్ సింగు మీద మాత్రం అదనంగా 324 సెం. క్రింద నేరం గూడా మోపారని, ప్రతాప్ సింగుకు బెయిలు పిటిషను గూడా పెట్టబడి యున్నదని తెలుస్తున్నది.

అంటు వ్యాధులు

20 తేదితో అంతమైన వారంలో - స్ఫోటకం సోకిన వారు 4 గురు; మరణించింది ఇద్దరు. అంటే సగానికి సగం అన్నమాట-

50 ఏళ్ల క్రితం ఈ వారం

ఈ అంటువ్యాధి సంవత్సరంగా టవునులో వుంటుంటే హెల్తువారు దాన్ని వెలుపలకు పంపించ లేకుంటున్నారు. మున్సిపాల్టీ ఏ మాత్రం శ్రద్ధచూపడం లేదు. వ్యాధి సోకిన వారిని ప్రత్యేకంగా వుంచడానికి ఆసుపత్రి వద్ద కొన్ని షెడ్లు వేశారు. అందులో రోగిని చేరిస్తే, రోగం సంగతలావుంచి రోగిచస్తాడు. అక్కడ యే విధమైన సౌకర్యం. చికిత్స అందటం లేదని ప్రజల గోల. వ్యాధి సోకిన వారిని ఇంట్లో నుంచి కదిలించాలంటే ఆదగ బడుతున్నారు. ఆ షెడ్ల భయంచేత. ప్రతి వారికీ ఇంటికంటె ఆ షెడ్లలో వుంచితే సౌకర్యంగా వుంటుందని తోచినపుడే పౌరులు దాన్ని అభిలషిస్తారు. ఈ విషయంలో మున్సిపాలిటీ ఏ మాత్రం చలనం చూపటం లేదు. ఒకమాటు ఛైర్మెన్, వైస్ ఛైర్మను గారలు ఆ షెడ్లు దర్శించి, తగిన విధంగా సంస్కరించి, తగిన సౌకర్యాలు ఏర్పరచి, అంటువ్యాధులు పోగొట్టే మార్గం చూతురని మా సలహా.

కస్తూరి దేవి విద్యాలయం

ఇంతగొప్ప ధనవంతులను, ఉదార వంతులను, గన్న సింహపురిలో ఆడపిల్లలకు హైస్కూలన్నది లేదు. కాదుగూడదంటె క్రైస్తవారిచే విరాజిల్లే హైస్కూలుకు పంపాలి. అదేమో క్రైస్తవేతరులకు నచ్చడం లేదు.

కావున కస్తూరి దేవి విద్యాలయ కమిటీ వారు ఆభార నిర్వహణానికి పూనుకొన్నారు. కాని యిన్నాళ్లు సరియైన వసతి దొరకనందున ఆలస్యమైంది.

ఇప్పుడు దర్గామిట్టలలో వున్న వెంకట్రామయ్యరు బంగళా, 18 యకరాల స్థలమును, బంగళాను శ్రీ పట్టయ్య వద్ద తీసుకునేట్లు, విద్యాలయం పొగతోట సమీపంలో కస్తూరీ నగరంలో వున్న మమారు 1716 అంకణముల స్థలాన్ని అమ్మి బంగళా క్రయంబోను మిగతాధనం ఫండుక్రింద ఉంచుకొనేట్లున్నూ అనుకున్నారు.

కొరవ 10 పేజీలో

ఈ రోజుకీ మహిళకు న్యాయం జరగడం లేదు!

'అత్యాచారానికి గురైన మహిళ' పట్ల ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉదహరిస్తూ మీ పత్రికలో వెలువడ్డ వ్యాసం ఆలోచనాత్మకంగా వుంది. ప్రపంచ వ్యాప్తంగా పితృస్వామ్య వ్యవస్థ రాజ్యమేలుతున్న ఈ రోజుల్లో అన్నిచోట్లా స్త్రీలు రెండవ తరగతి పౌరులుగా చూడబడుతున్నారనేది బాధాకరమైన నిజం. స్త్రీల కంటి తుడుపు కోసం చేసిన చట్టాలు వారికి సరియైన న్యాయాన్ని కలుగ జేయడం లేదు. ప్రధానమైన ఆర్థిక అంశం జోలికి పోకుండా కేవలం చట్టాల ద్వారా మాత్రమే స్త్రీలపై జరిగే అత్యాచారాలు, లైంగిక నేరాలు, హింసా దౌర్జన్యాలు అరికట్టడం అసాధ్యం.

మన రాష్ట్రంలో గత ఏడాది 705 మాన భంగాలు, 384 వరకట్న నేరాలు, 1626 అత్యాచార యత్నాలు జరిగాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. కాని ఇంకా బయటకు చెప్పుకోలేని శాపగ్రస్తులు ఎందరో! రేప్ సమయంలో ప్రతిఘటించలేని నిస్సహాయత అంగీకారంగా భావించవచ్చు'- యువకులు వయస్సును బట్టి ఉద్రేక పడ్డారు; బాధితురాలైన స్త్రీ అందుబాటులో వుండే స్థితి కల్పించింది అని పేర్కొన్న కోర్టు వాఖ్యలు భారత స్త్రీల మనసును గాయపరిచాయి. స్త్రీలు బలహీనులయ్యే కొద్దీ వారు మరింత ఎక్కువగా పురుషుల హింసకు గురౌతారు. అందుకే స్త్రీలకు నేడున్న కొద్దిపాటి హక్కుల అమలుకు గట్టి కృషిచెయ్యాలి. సంఘటితమై తీవ్రంగా వుద్యమించి హక్కులు సాధించుకోవాలి.

- వి.వి. ప్రభాకర రావు

గూడూరు

జనవాణి

వేసిన నెలకే పాడైన రోడ్డు

12 తేది 'జమీన్‌రైతు' సంచికలో రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్ల పనితీరు గూర్చి చక్కగా వ్రాశారు. ఆ వ్యాసంలోనే ఫతేఖాన్ పేట నుండి టి.టి.డి. కళ్యాణ మండపం వరకు రోడ్డు అధ్వాన్నమైందని, అదివేసి రెండు నెలలే అయినట్లు పేర్కొన్నారు. కాని కేవలం నెలక్రితమే వేసిన బృందావనం రోడ్డును మీరు ప్రస్తావించ లేదు. ట్రాఫిక్ మాస్టర్ ప్లాన్ అమలులో భాగంగా వేసిన ఈ రోడ్డు ఇటీవల కురిసిన కొద్దిపాటి వర్షాలకే పాడైపోయింది. రోడ్డు పెళ్లలు, పెళ్లలుగా లేచి పోయింది. మధ్యలో గుంటలు పడి,మార్జిన్ కోసుక పోయింది. నెలరోజులకే వేసిన కొత్తరోడ్డుకు ఈ గతి పడితే ఎవరిని నిందించాలి. ప్రభుత్వానికి నిజాయితీ వుంటే ఈ పనిలో భాగస్తులైన ప్రతి ఒక్కరినీ ప్రాసిక్యూట్ చేసితీరాలి.

- పెనుబోలు గోపాలరెడ్డి

నెల్లూరు

లైంగిక అసంతృప్తితో హార్ట్ అటాక్?

హార్ట్ అటాక్ సంభవించేందుకు గల ప్రధాన కారణాల పరిధిలో ఇటీవల కొందరు సైంటిస్టులు లైంగిక అసంతృప్తిని కూడా చేర్చారు. కాని

కొరవ 7 పేజీలో

ఇందిరమ్మ లేకుంటే నాయకులకు పదవులెక్కడివి?

మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సభను 19 తేది ఇందిరా భవన్‌లో డి.సి.సి. ఏర్పాటు చేసింది. జిల్లాలో ఇద్దరు పార్టీ మంత్రులు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంపిలు వున్నప్పటికీ వారెవరూ కార్యక్రమానికి హాజరు కాని వ్యధను డి.సి.సి. అధ్యక్షులు శ్రీ ఆనం సంజీవ రెడ్డి తన ప్రసంగంలో ఎత్తి పొడిచారు. జిల్లాలోని శాసన సభ్యులు తమ నియోజక వర్గాల అభివృద్ధి నిధులు రాబట్టేందుకు పోరాటం చేస్తున్నారు; అందువల్ల వారు ఇక్కడ జరిగే కొన్ని కార్యక్రమాలకు హాజరు కాకపోవడాన్ని తప్పు పట్టాల్సిన పనిలేదేమో! ఎన్నికలు త్వరలో రాబోతున్నాయి. తాము ప్రజల్లో తిరిగేదెలా ప్రజలకు ఏమి సమాధానం చెప్పాలని ఎమ్మెల్యేలు మధన పడి పోతున్నారు. ముఖ్యమంత్రి వద్ద నిధుల కోసం పట్టు

నెల్లూరు సంగతులు

వదలని విక్రమార్కుల్లా ప్రయత్నాలు చేస్తున్నా రన్నారాయన. స్వర్గీయ ఇందిరా గాంధీ ఎనలేని దేశ సేవ చేసి నేటికి, ఎప్పటికి తన పేరు నిలబెట్టుకో గలిగారు. ఇందిరమ్మతో బాటు ఆమె కుటుంబీకులు చేసిన సేవల వల్లే కాంగ్రెస్ పార్టీ మనగలుగుతున్నది. ఎన్నికల్లో వ్యక్తిగత కటౌట్లు ఎవరివి వారు పెట్టుకోవడం సంప్రదాయంగా మారుతున్నందు వల్లఇందిరమ్మ వంటి జాతీయ నాయకుల కటౌట్లు మర్చిపోతున్నారని శ్రీ సంజీవ రెడ్డి ఆవేదన వ్యక్తపరిచారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు శ్రీ వేమారెడ్డి రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ తరాలు మారినా ఇందిరా గాంధీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను పేద ప్రజలు మరువజాలరన్నారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కె. రమణమ్మ ఎమ్మెల్యేలు, ఎం.పి.లు కార్యకర్తలను సరిగా గౌరవించడం లేదని ఆరోపణ చేశారు. డి.సి.సి. ప్రధాన కార్యదర్శి సి.హెచ్. దేవకుమార్ రెడ్డి, యువకాంగ్రెస్ అధ్యక్షుడు సునీల్ కుమార్ రెడ్డి కూడా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.

యువజన కాంగీయులు మొక్కలు నాటారు

ఇందిరమ్మ 76వ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ యువజన కాంగ్రెస్ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టింది. రామలింగా పురం నుండి అపోలో ఆసుపత్రి వరకు సాగిన కార్యక్రమంలో 10 వేల మొక్కలు నాటారు యువజన కాంగీయులు పి. సునీల్ కుమార్ రెడ్డి, కె. రాఘవ రెడ్డి, షేక్ సయ్యద్ అహ్మద్‌తో పాటు డి.సి.సి. కార్యదర్శి సి.హెచ్. దేవకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

వైశ్యులు రాజకీయాల్లోకి రావాలి

రాష్ట్రంలోని ఆర్యవైశ్యులంతా రాజకీయాల పై దృష్టి కేంద్రీకరించాలని రాష్ట్ర ఆర్యవైశ్య యువజన నాయకుడు అంబికా దర్బార్ బత్తి అధినేత అంబికా కృష్ణ పిలుపిచ్చారు. 18 తేది జిల్లా ఆర్యవైశ్య సంక్షేమ మహా సభకు విచ్చేసి ప్రసంగించారు. ఆర్యవైశ్యులు కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అనేక దేవాలయాలు, ధర్మ సత్రాలు నిర్మించి

కొరవ 10 పేజీలో

A.B.C. మార్కెటింగ్ డివిజన్

H.O: Hyderabad
B.O: 24/2330, శ్రీరామ్‌చిట్స్ మిద్దె పైన దర్గామిట్ట, నెల్లూరు -3. Ph: 28688

C & F AGENTS FOR

CONFRO AGRO'S Ltd., Hyderabad	GOLDROP
DOLLY'S CONFECTIONERY Hyderabad	DOLLY CHOCLETS
Andhra Pradesh Agro Industries Development Corporation - Hyd.	APSARASA JAMS & SQUASHESS
SAI KRISHNA FOOD PRODUCTS Hyderabad	JOY BISCUITS
MODERN COSMETIC INDUSTRY Hyderabad	GOLD FISH, GOLDEN BIRD, SHIPLA SOAPS
STANDARD HOME PRODUCTS Hyderabad	STATUS TUBES, BULBS & FANS
SUPRA CHEM HYDERABAD	SUPRA AIR FRESHNERS & CLEANING LIQUIDS
PIROZ FINE CHEMICALS Hyderabad	GLOSY SHAMPOO
AJANTA PAINTS Hyderabad	ANCHOR BRAND
SHAMNANI CHEMICALS Hyderabad	MINOR WASHING POWDER

డిస్ట్రిబ్యూటర్లు మరియు డీలర్లు కావలెను. సంప్రదించండి.
Managing Director: KONDA SEKHAR REDDY

స ఖు గు డు

* ఇది కలకాకుంటే ఎంత బాగుండేదో?

సాయంత్రం అరటిసి బస్టాండు ఆవరణలో ఆసక్తిగా రాలని జనం. జనంలోనూ ఒక విధమైన ఉద్విగ్నత; ఉద్రేకం. క్రింద ఎంత కలకలంగా వుందో, వేదిక పైన అంతటి గంభీర వాతావరణం నెలకొని వుంది. దాన్ని శ్మశాన నిశ్శబ్దం అన్నా తప్పుకాదు. కొందరు వ్యక్తులు ఆ వేదిక పై తలలు వ్రేలాడేసి నిలబడి వున్నారు. వారి ముఖాల్లో కత్తివేటుకూ నెత్తురు లేదు. క్రింద వున్న జనానికి బాగా కన్పడడానికి వీలుగా అమర్చిన ఫ్లడ్ లైట్ కాంతులలో వారి ముఖాలు పాలిపోయి, వెలవెల బోతూ కన్పిస్తున్నాయి.

అంతకు అరగంట క్రితమే అక్కడ జరిగిన ప్రజా కోర్టు నుంచి న్యాయమూర్తి లేచి వెళ్లిపోయారు. శిక్ష అమలు చేయడానికి కార్యకర్తలు వేదిక పై తగిన ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమై వున్నారు. ఫిర్యాదీలు ప్రజలు - నిందితులు ఆర్అండ్‌బి, పిడబ్ల్యుడి అధికారులు. వారి నేరాలు విన్పించడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు అర పూట పట్టింది. అలిసి పోయి, ఆకలేసి ఆగిపోకుండా వుంటే సాయంత్రం వరకు పట్టి వుండేది వారి తప్పుల చిట్టా చదవడానికి. అతడు చెప్పేది వ్రాసుకోవడానికి పాపం న్యాయమూర్తి రెండు సార్లు పేనాలో ఇంకు నింపు కోవలసి వస్తుంది.

నిందితులు - రెండు శాఖల ఛీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, వగైరా వగైరా హోదాలు వెలగబెట్టే అధికార్లు; వారు చేసిన తప్పులు - నింగి నుంచి వాన చినుకు రాలగానే నేల పైన తారు కరిగి, అదృశ్యమై పోయిన రోడ్ల నిర్మాణం; గట్టిగా లారీ బ్రేక్ కొడితే వెదురు తడికల సెట్టింగ్ మాదిరి కుప్పకూలే వంతెనల కట్టడం; నదికి నీళ్లొస్తే ప్రవాహంలో గడ్డిపోచల మాదిరి కొట్టుకపోయే ప్రాజెక్టులు, డ్యాంలు, బ్యారేజీలు, కల్వర్ట్‌ల కన్‌స్ట్రక్షన్; నీళ్లు రాక ముందే గాలికి గండ్లు పడే చెరువు కట్టల రూప కల్పన... ఎక్స్‌ట్రా... ఎక్స్‌ట్రా!

డిఫెన్స్ కోసం ఆయా కాంట్రాక్టర్లు స్వామిభక్తితో లక్షలు చెల్లించి ఉద్దండులైన ఢిల్లీ న్యాయవాదులను పిలిపించారు. అట్లా వచ్చిన రామ ఝూటా "మలం"గారు అత్యద్భుత వాదన విన్పించారు. ఆయనకు గంటకు లక్ష లెక్కన ఫీజు అట. ఎందరో దేశ ద్రోహులు, స్కాం భోక్తలు, ప్రజాపీడకులు, కిరాయి హంతకులను తన గంగాఝరీ సమాన వాగ్ఝరితో, అఘటనా ఘటన సమర్థ నక్కజిత్తులతో నిర్దోషులుగా విడ్పించిన ఘనత వుందట.

బ్రిడ్జిలు కూలడం, రోడ్లు కొట్టుక పోవడం దేశ ప్రగతికి అత్యవసరమని బల్లగుద్ది మరీ వాదించాడా న్యాయా సురుడు. బ్రిడ్జిలు, డ్యాంలు కూలకుంటే సిమెంట్ ఖర్చు కాదు; స్టీలు వ్యయం కాదు; ఆ ఫ్యాక్టరీలు మూత బడతాయి; వేలాది మంది నిరుద్యోగులౌతారు. మళ్లీ మళ్లీ కట్టే పని లేకుంటే కూలీలు ఆకలితో

డోలేంద్ర

మాడిపోతారు. కాంట్రాక్టర్లకు కోట్లు లాభం రాకుంటే కలర్ టివిలు, ఇంపోర్టెడ్ ఎసిలు కొనేవారుండరు. అక్కడా లాకౌట్లు, నిరుద్యోగమే. రోడ్లు వేసినవి వేసినట్లే వుండి పోతే కంకర కోసం కొండలు త్రవ్వరు; కొండలు కరగకొంటే ఎండలు మండి పోయి వాతావరణం దెబ్బ తింటుంది. రోడ్లలో గుంటలు పడితేనే టైర్లు, ఇరుసులు, షాక్ అబ్జార్బర్లు వగైరా వగైరా వస్తువులమ్ముడు బోయేది. లేకుంటే ఆ ఫ్యాక్టరీలకు - ఎంత నష్టం? ఎంత కష్టం? పారిశ్రామిక ప్రగతి, నిరుద్యోగ నిర్మూలన వంటి మహత్తర లక్ష్యాలతో కట్టిన వారం రోజులకే వంతెనలు కూలేటట్లు వేసిన పదిగంటలలో రోడ్లు అదృశ్యమయ్యే టట్లు డిజైన్ చేసి, తమ దేశభక్తి ప్రదర్శిస్తున్న ఇంజనీర్లను,కాంట్రాక్టర్లను పద్మభూషణ్ బిరుదుతో సత్కరించాలని, ఇటువంటి అసమాన మేధో సంపత్తి కల్గిన వారిని

కొరవ 10 పేజీలో

నకిలలుచూసి మోసపోవద్దు
OPC43GRADE
వినియోగదార్లకు హెచ్చరిక!
OPC 43 GRADE
Priya cement
Priyadarshini Cement Ltd
ప్రియదర్శిని వారి
ప్రియా సిమెంట్ బస్తా మీద
ఈ గుర్తు చూసికొనండి!
ప్రియా సిమెంట్
సిమెంట్ రంగంలో రారాజు
ప్రియదర్శినివారు స్లాగ్ సిమెంట్ ఉత్పత్తి చేయడంలేదు!
Priyadarshini Cement Ltd.
RAJBHAVAN ROAD HYDERABAD 500 482

విస్కీ బ్రాందీలతో కాసుల రాసులు!

తంతే బూరెల బుట్టలో పడ్డట్టుంది జిల్లాలో బ్రాందీ షాపు యజమానుల అదృష్టం. సారా నిషేధం వారి పాలిట కనకవర్షంగా మారింది. ఒక్క సారిగా ప్రభుత్వ సారా దుకాణాన్ని మూత పడగానే మందు ప్రియులకు ఇప్పుడు బ్రాందీ అంగళ్లే దిక్కు. వారి గొంతులోకి జారే ప్రతి బ్రాందీ బొట్టు ప్రతి విస్కీ చుక్కా ఆ వ్యాపారుల బొక్కసాలను

> నెలకు లక్ష లీటర్ల విస్కీ త్రాగుతున్నారు నెల్లూరు మందు ప్రియులు;
> బ్రాందీ షాపులు కరెన్సీ కట్టలను గోతాల్లో కుక్కుకుంటున్నాయి!

నింపుతున్నాయి. నిన్నమొన్నటి వరకు బ్రతుకు తెరువు వ్యాపారంగా వుండిన అంగళ్లు నేడు కాసులరాశులు కొల్లుకోవలసిన బంగారు గనులుగా మారాయి.

జిల్లా మొత్తం మీద 204 రిటైల్ బ్రాందీ షాపులున్నాయి. ఇంకా నెల్లూరు టౌన్‌లోనే వంద షాపులున్నాయి. పన్నెండు మంది డిస్ట్రిబ్యూటర్లు, నలుగురు హోల్‌సేల్ వ్యాపారులు వున్నారు. 20 రకాల బ్రాందీ విస్కీలు, 4 రకాల జిన్‌లు అమ్మ[illegible] అదిరిపోతున్నాయి. [illegible] ఏప్రిల్ 16 [illegible] సారా నిషేధించే వరకు ఈ వ్యాపారానికి పెద్ద [illegible] లేదు. అప్పటి వరకు నెలకు 50 నుంచి 57 వేల లీటర్ల [illegible] అమ్ముడుపోయేదట. [illegible] విస్కీ నెలలో ఇది లక్షా 50 వేల లీటర్లకు పెరిగింది. ఇప్పుడు [illegible] లక్షా 75 వేల లీటర్ల వరకు అమ్ముడుపోతున్నది. కడప, చిత్తూరు సరిహద్దులలోని పల్లెల్లో తప్ప తక్కిన జిల్లాలో అంతగా నాటుసారా, దొంగసారా లభ్యం కావడం లేదు. త్రాగాలనే కోరిక వున్నవారంతా చచ్చినట్లు బ్రాందీ, విస్కీలే త్రాగాలి. అంగడికి లైసెన్సు ఫీజు కట్టించుకోవడం తప్ప బ్రాందీ వ్యాపారం పైన ధరలపైన ప్రభుత్వానికి కంట్రోలు లేదు. ఎవడిష్టం వచ్చిన ధరకు వాడు అమ్ముకోవచ్చు. లైసెన్సు ఫీజు, షాపు నిర్వహణ ఖర్చు, ఎక్సైజ్ లంచాలు, పోలీసుస్టేషన్ మామూళ్లను లెక్క వేసుకొని ఏ అంగడికా అంగడి రేట్లు నిర్ణయించుకుంటుంది. ఏ ఒక్క [illegible] కూడా ఇతర [illegible] వస్తువులపై [illegible] వారు. అంగడి యజమాని [illegible] రేటు. ప్రభుత్వం 'సేల్స్‌టాక్స్' టర్నోవర్ ట్యాక్స్‌లను పెంచడంతో వారి పంట పండింది. నిబంధన ప్రకారం ఆరున్నర శాతం అమ్మకం పన్ను, మూడున్నర శాతం టర్నోవర్ పన్ను చెల్లించాలి. కాని అంగళ్ల వారు రెండూ కలిపి 25 నుంచి 30 శాతం వరకు దండుతున్నారు. దానితో ఒక్కసారిగా అనిమత్తు పదార్థాల రేట్లు పెరిగిపోయాయి.

బీరు ధరలు ఇది వరకు 20 నుంచి 25 వరకు వుండేవి. ఇప్పుడు ఖజురహో బీరు ధర రు. 40 లు; నాకౌట్ 38, కింగ్ ఫిషర్ 35 లకు అమ్ముతున్నారు. చవక రకం బీరు ధర రు. 30 లు. విస్కీల ధరలు చెప్పనే అవసరం లేదు. పీటర్ స్కాట్ బాటిల్ ఖరీదు 700 లట; మాన్షన్ హౌస్ క్వార్టర్ సీసా ధర రు 60 లు. మ్యాక్‌డోవల్స్ బ్రాందీ రేటు పాతిక సీసా రు. 50 లు. ఓల్డ్‌మాంక్ రమ్ము వెల రు. 48 లు. కడపలో 20 మంది ప్రాణాలు తీసిన తరహా చవక బారు లిక్కర్ బ్రాండ్‌లు - స్టార్ అయితే రు. 30 లు, బిన్నీ బ్రాండ్ రు. 33 లు. ఒక క్వార్టర్ చీప్ లిక్కర్ [illegible]ందు సారా ప్యాకెట్లకు సమానం. ఇది వరకు ఒక్క ప్యాకెట్ సారాను (90 మి.లీ.) 10 రూపాయలకు కొని త్రాగేవారు పేదవాళ్లు; అదే సారాకు రంగు కలిపి, సీసాలో పోసి 16

> * టర్నోవర్ ట్యాక్స్ పేరుతో నూటికి యాభై శాతం రేట్లు పెంచేశారు.
> * మద్రాసు నుంచి సీసాలు రైళ్లలో ప్రతిరోజూ దిగుతున్నాయి!
> * ఎంత ఎగ్గొట్టినా పన్నులు నెలకు 25 నుంచి 75 లక్షలకు పెరిగాయి!
> * బ్రాందీ అంగళ్ల వేలం పెడితే జిల్లాలో పన్నెండు కోట్లు వస్తుందని ఎక్సైజ్ అధికార్ల అంచనా!

రూపాయలకు త్రాగిస్తున్నారు వాడి చేత. సారా నిషేధం పేదవాడికి చేసిన ఉపకారం ఇది!

సారా నిషేధం తర్వాత లిక్కర్ వినియోగం 4 రెట్లు పెరిగిందని అంచనా. ఇంతకు క్రితం డ్యూటీ క్రింద జిల్లాలో నెలకు 25 [illegible] రూపాయలు [illegible]; ఇప్పుడది 75 లక్షలకు పెరిగింది. లిక్కర్ వ్యాపారంలో కట్టే పన్నులు, డ్యూటీలు కంటే ఎగ్గొట్టే[illegible] ఎక్కువ. ఇది వరకు నెల్లూరు[illegible] ఒక్కొక్క బ్రాందీ షాపు లైసెన్సు ఫీజు లక్షా 14 వేలు వుండేది; ఇప్పుడు దాన్ని 4 లక్షలకు పెంచారు. అయినా షాపుల సంఖ్య పెరుగుతున్నదే తప్ప తరగడం లేదు. గూడూరు, కావలి టౌన్‌లలో ఈ ఫీజును 78 వేల నుంచి రెండు లక్షలా

కొరవ 7 పేజీలో

అశ్రునివాళి



జననం: 26.9.1938 మరణం: 14.11.1993

మంచికి మారుపేరుగా అందరి మనసులను
ఆకట్టుకొని ఆప్యాయతతో అందరికీ ఆప్తుడైన

అల్లంపాటి గోపాల రెడ్డి గారు

14.11.93 తేది 56వ ఏట పరమపదించారు. భగవంతుడు వారి ఆత్మకు చిరశాంతిని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము.

పెద్ద కర్మ డిశంబరు 2వ తేదిన నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం, యల్లాయపాళెంలోని మా స్వగృహము న జరుగును.

బంధుమిత్రులు తెలియగోరుతాము.

కుటుంబసభ్యులు

భార్య: ఇందిరమ్మ తల్లి:రాజేశ్వరమ్మ

కుమారుడు-కోడలు: రామకృష్ణారెడ్డి - రాధిక

కుమార్తెలు-అల్లుళ్లు: జి.వి. శైలజ -రాజశేఖర్

కె. శర్వాణి-రామిరెడ్డి

సోదరుడు -మరదలు: సీతారామరెడ్డి-కామేశ్వరమ్మ

చెల్లెళ్లు-బావలు: చిల్లకూరు గిరిజ -వెంకురెడ్డి

కొండా కౌసల్య-గోపాల్‌రెడ్డి

నెల్లూరు వచ్చేళ్ళు
విహార్మకుడు

జనార్దన రెడ్డి

రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ నేదురుమల్లి జనార్దన రెడ్డి 24 తేది భోపాల్ నుంచి వచ్చి అన్న పద్మనాభ రెడ్డి కుమారుడి వివాహానికి హాజరై, తరుగు విమానంలో భోపాల్ వెళ్ళి పోయారు.

గీతారెడ్డి

రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక శాఖల మంత్రిణి శ్రీమతి గీతారెడ్డి 28 తేది నెల్లూరు వస్తారు; టౌన్‌లో కార్యక్రమాలలో పాల్గొని అదే సాయంత్రం తిరిగి వెళ్తారు.

ఎక్సైజ్ మంత్రి

సారాయి మంత్రి శ్రీ గాదె వెంకట రెడ్డి 25 తేది రాత్రి గూడూరు వచ్చి 26 ఉదయం తిరుపతి వెళ్లారు; కల్తీ సారా దుర్ఘటనలో తన పదవికి ఎసరు రాకుండా చూడండి స్వామి అని తిరుపతి వెంకన్నను వేడుకోవడానికి వెళ్లారేమో. పాపం!

యానాది రెడ్డి

సహకార మంత్రి శ్రీ కలికి యానాది రెడ్డి 25 తేది రాత్రి నెల్లూరు వచ్చారు; 30 తేది వరకు వుంటారు.

డిఐజి

గుంటూరు రేంజ్ డిఐజి శ్రీ జయచంద్ర 24 తేది రాత్రి నెల్లూరు వచ్చి, కలవాయి ఎస్ఐ పై వచ్చిన ఆరోపణల పై దర్యాప్తు జరిపించారు. డిఎస్‌పి తదుపరి విచారణ చేయాలని ఆదేశించి వెళ్లారు.

ఎస్‌పి రాజీనామా సవాల్

నెల్లూరు పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ టి. కృష్ణప్రసాద్ తన పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. ఉదయం దినపత్రిక 21 తేది సంచికలో ఎస్‌పి గారి పై ఒక వార్త వచ్చింది. ఎస్‌పి బంగళాలో దాదాపు 25 మంది కానిస్టేబిళ్ళు ఆర్డర్లీలుగా పెట్టి చాకిరి చేస్తున్నారని, ఎస్‌పి గారు అక్రమంగా 95 వేల రూపాయల నిధులు డ్రా చేసుకున్నారని ఆ వార్త సారాంశం. జిల్లాకు మంత్రులు వచ్చినప్పుడు మెహర్బానీ కోసం నిబంధనల కన్నా ఎక్కువగా బందోబస్తు చేస్తున్నారని, జిల్లాలోని పోలీసు ఉన్నతాధికారులకు వివిధ అక్రమ వ్యాపారుల నుంచి నెలకు రెండు లక్షల వరకు మామూళ్లు అందుతున్నాయని ఆ వార్తలో ఆరోపించారు.

చాలా తీవ్రమైన ఆరోపణలివి. ఇవన్నీ అసత్యాలని, దురుద్దేశ్య పూరితమైనవని, వీటిని రుజువు చేస్తే తన పదవికి రాజీనామా చేస్తానని ఎస్‌పి గారు సవాల్ విసిరారు. జిల్లా పోలీసు అధికారి పైన పత్రికలలో ఇంత బహిరంగ ఆరోపణలు రావడం అరుదైన విషయం. ఎస్‌పి గారే స్వయంగా విచారణకు ఆదేశించి వీటి నిజా నిజాలను ప్రజలకు వివరించడం అవసరం.

తెలుగు యూనివర్శిటీలో నెల్లూరు విద్వాంసుడు

తెలుగు విశ్వవిద్యాలయం, లలిత కళా పీఠం సంగీత పాఠ్య నిర్ణాయక సంఘం సభ్యుడుగా శ్రీ కె.వి. రెడ్డి నియమితులైనారు. ఆయన నెల్లూరీయుడు. నాయుడుపేట మజరా తుమ్మూరు స్వగ్రామం. చిన్నప్పట్నుంచి సంగీత మంటే ప్రాణం. పసిప్రాయంలోనే విజయనగరం వెళ్లి,



మహరాజా కాలేజిలో శాస్త్రీయ సంగీతాన్ని అభ్యసించారు. ప్రపంచ ప్రసిద్ధ విద్వాంసుడు స్వర్గీయ ద్వారం నరసింగ రావు గారి దగ్గర వయొలిన్ నేర్చుకొని, అందులో నిష్ణాతుడైనారు. అదే కాలేజిలో ప్రొఫెసర్‌గా పని చేశారు. తర్వాత ప్రిన్సిపల్‌గా విజయవాడలో ప్రమోషన్ పొందారు. నలభై ఏళ్ల నుంచి రేడియోలో కొన్ని వేల ప్రోగ్రాములు ఇచ్చారు. ఇలుస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా ప్రచురించిన "ఎమినెంట్ రెడ్డీస్" పుస్తకంలో ఆయనకు స్థానం లభించింది.

కెవి రెడ్డి గారికి మా అభినందనలు.

కోరమాండల్ రొయ్యల హార్వెస్ట్

డిసెంబరు 6 తేది పబ్లిక్ ఇష్యూ విడుదల చేయబోతున్న కోరమాండల్ ఆక్వా కల్చర్ లిమిటెడ్ మొన్న 24 తేది తొలిసారిగా రొయ్యలు హార్వెస్ట్ చేసింది. హెక్టారుకు 3 టన్నులకు మించి ఉత్పత్తి వచ్చింది.

కోరమాండల్ అంటే మన ఎన్‌డిఆర్ అనబడే శ్రీ నాయుడు దశరథ రామరెడ్డి కంపెనీ! పట్టిందల్లా బంగారమయ్యే మహర్జాతకుడు. 40 ఏళ్ల నుంచి వేర్‌హౌస్ గోడౌన్ల వ్యాపారం చేస్తూ, దాన్నొక సామ్రాజ్యంగా నిర్మించుకున్న సమర్థుడు. ఆయన రొయ్యల వ్యాపారంలోకి రావడమే ఒక వార్త. పదకొండు కోట్లతో నిర్మిస్తున్న ఈ నూతన ప్రాజెక్టు కూడా ఆయనకు మరింత సిరి చేకూర్చి పెట్టడం ఖాయం. విజయోస్తు!

సర్వోదయకు డాక్టరేట్

నెల్లూరు సర్వోదయ కాలేజి ఎకనామిక్స్ లెక్చరర్ కుమారి ఎం.వి. శ్యామలకు వెంకటేశ్వర విశ్వ విద్యాలయం డాక్టరేట్ బహూకరించింది. "ఇన్‌స్టిట్యూషనల్ ఫైనాన్స్ ఫర్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ విత్ స్పెషల్ రెఫరెన్స్ టు ఇండస్ట్రియల్



డెవలప్ మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా" అనే పరిశోధక వ్యాసానికి ఆమెకు పిహెచ్‌డి ప్రదానం చేశారు. ఐడిబిఐ పరిశ్రమలకు చేస్తున్న సహాయాన్ని ఆమె తన సిద్ధాంత వ్యాసంలో ఎంతో చక్కగా విశ్లేషించారు. కుమారి శ్యామల చిత్తూరు వాసి; నెల్లూరు నివాసి!

కొత్త నర్సింగ్ హోం

సీనియర్ న్యాయవాది, నిండు కుండ వంటి వ్యక్తి శ్రీ పిట్టి వెంకట రత్నం కోడలు డాక్టర్ కె. భారతి పొగతోటలో భారతి మెటర్నిటి సెంటర్ అనే ప్రసూతి వైద్యశాలను 24 తేది ప్రారంభించారు. ఆమె కొంత కాలం మద్రాసు అపోలోలో పని చేసి వచ్చారు.

కొత్త ప్రసూతి కేంద్రం నిత్య పురుళ్లుగా విలసిల్లాలని ఆకాంక్షిస్తున్నాము!

చింతాకుమారుడికి డాక్టరేట్

ప్రసిద్ధ న్యాయవాది శ్రీ చింతా శ్రీరామమూర్తి కుమారుడు రమేష్ కుమార్ "డాక్టర్" బిరుదు పొందారు. రమేష్ విఆర్ కాలేజి ఫిజిక్స్ లెక్చరర్. అదే కాలేజి విద్యార్థి. "థిన్ ఫిలిమ్స్"కు సంబంధించిన



అధ్యయనానికి ఆయనకు వెంకటేశ్వర విశ్వవిద్యాలయం డాక్టరేట్ బహూకరించింది.

రమేష్‌లోని విశేషమేమి టంటే - విశ్వవిద్యాలయంలో చదవకుండానే ఇంతటి పరిశోధనా జిజ్ఞాస, ప్రతిభ సముపార్జించడం; ఆయన ఎంఎస్‌సి, ఎంఫిల్ డిగ్రీలు రెండూ కరస్పాండెన్స్ కోర్సు ద్వారా చదివి సంపాదించినవే. పండిత పుత్రుడన్న సామెతను తలక్రిందులు చేసిన రమేష్‌కు మా అభినందనలు.

మరణాలు

ఒంగోలు ఎంపి శ్రీ మాగుంట సుబ్బరామ రెడ్డి గారి అత్త, బుచ్చి భూస్వామి శ్రీ బెజవాడ రామిరెడ్డి గారి ధర్మపత్ని శ్రీమతి బెజవాడ

కొరవ 7 పేజిలో

TIMEX
DIGITAL-ANALOG RANGE



▼ Dual Function ▼ Alarm & Timer facility
▼ Tough, futuristic Duramite case – heat and scratch resistant
▼ Superbly engineered. Water and shock resistant
▼ 2 year guarantee
* Price inclusive of all levies

TIMEX QUARTZ

టైటన్ సర్వీస్ సెంటర్



టైటన్ వాచ్‌లు రిపేర్ చేయబడును
టైటన్ షోరూమ్
కాపువీధి, నెల్లూరు. Ph: 27289

morphy richards
ఆటోమేటిక్ SPRAY IRON
S.S. పాయింట్
ట్రంకురోడ్డు, నెల్లూరు.

దీపావళి పండుగకు

PHILIPS
గొప్ప తగ్గింపు ధరలు
8.11.93 నుండి 30.11.93 వరకు

	పాత రేటు	కొత్త రేటు
25W నుండి 60W వరకు	9X0	9.00
100W	1X10	10.00
OW నైట్‌ల్యాంప్	9X5	9.25
4F T.L. 40W Bulb	4X00	40.00
4F T.L. 36W Bulb	4X00	37.00
40 W ట్యూబ్‌లైట్ సెట్	2X9/-	240/-

ఆథరైజ్డ్ డీలర్లు
సాయినాథన్ & కో
నెల్లూరు. ఫోన్: 25078
బజారులో నకిలీలు కొని మోసపోకండి

జనవాణి

(3 పేజీ తరువాత)

మిరిగొంచరు ఈ అంశంపై ఇంకా పరిశోధనలు జరిపినిష్కర్షంగా నిర్ధారించవలసి వుందని వాదిస్తున్నారు. మొత్తం మీద సెక్స్ మహాదికి గుండెకూ సంబంధముందని త్వరలో నిరూపణ కానుంది. వయసు మళ్లిన వాళ్లు శృంగారం పై మక్కువ చూపడం సమంజసం కాదంటూ ప్రస్తుతం సమాజంలో నాటుకు పోయివున్న ధోరణి కూడా సరికాదు.

-డా॥ ఇ. రాజగోపాల రెడ్డి

నెల్లూరు

వెంగళరావు నగర్ వాసుల వెతలు

టౌన్‌లోని వెంగళరావు నగర్‌లో తగిన వసతులు లేక ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. మునిసిపల్ కొళాయిల్లో నీరు సరిగా రాక పోవటంతో గుంటలు త్రవ్వకొని బురదతో నిండిన నీరు పట్టుకోవలసి వస్తున్నది. వీధి దీపాలు వెలగవు. గృహసంబంధమైన విద్యుత్ సరఫరాలోనూ తరచు లోపం ఏర్పడుతున్నది. రోడ్లు అధ్వాన్నంగా వున్నాయి. యిరుప్రక్కల కరతుమ్మ చెట్లతో వెంగళరావు నగర్ టౌన్‌లో భాగమా, నిర్జన ప్రదేశమా అన్న భ్రాంతి కలుగుతుంది. ప్రజల గోడును మునిసిపల్ అధికారులు ఇకనైనా ఆలకించి ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని మనవి.

-షేక్ మహమ్మద్ రఫీ

నెల్లూరు

వాస్తవికతకు అద్దం

నెల్లూరు టెలిఫోన్ల పని తీరుపై మీరు రాసిన 'సణుగుడు' వాస్తవికతకు అద్దం పట్టింది. ప్రజలందరి వాదను మీ బాధగా తలచిన సహృదయతకు నా అభినందన. ఇంత కన్నా భ్రష్టుపట్టిన ప్రభుత్వ శాఖ ఇంకొకటి లేదేమో! వుచితంగా ప్రజల సొమ్ము తింటున్న వారి కేంద్రకార్యాలయం అడ్రస్ చెప్పమంటే తిక్కన దూరవాణి భవన్‌ను చూపించేయవచ్చు. ట్రంక్‌కాల్ బుక్ చేసినా నోట్ చేయని ఆపరేటర్లు, బుక్‌చేసిన కాల్ అడిగితే విసుగుకొనే ప్రబుద్ధులున్నా రిక్కడ. డి.ఇ.టి. గారికి 'జమీన్‌రైతు' శంఖారావం వినపడిందో లేదోగాని, దీనివల్ల టెలిఫోన్ల దుస్థితి మారుతుందనే ఆశ ఏ వినియోగదారుడికీ లేదు.

-చిన్ని నారాయణరావు.

నెల్లూరు

రాజకీయ నాయకుల ధోరణి

ఇటీవల కొందరు రాజకీయ నాయకులు తమ హావభావ ప్రకటనలతో ప్రజల పై మొసలి కన్నీరు కారుస్తున్నారు. తమ రాజకీయ స్వార్థం కోసం లేనిపోని అపోహలు సృష్టిస్తూ ఒకరి పై మరొకరిని ఉసి గొల్పి కక్షలు, కార్పణ్యాలు పెంచుతున్నారు. అధికారం పోయినప్పుడు ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందని భోరున విలపిస్తున్న వీరు, అధికారంలో వున్నప్పుడు అన్నీ తమ వారికే కట్టబెట్టి ప్రతి దానికీ ఒక రేటు పెట్టి అలుల్లకు అనధికార అధికార మిచ్చి కోట్లు దోచుకున్న వ్యక్తులు ప్రజాస్వామ్య విలువలు గూర్చి మాట్లాడడం విడ్డూరంగా వుంది.

నెల్లూరు -పి. కోటయ్య

నెల్లూరు ముచ్చట్లు

(6 పేజీ తరువాత).

భూదేవమ్మ 20 తేది ఉదయం మరణించారు. ఆమె వయస్సు82 సంవత్సరాలు ఆమెకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు.

* * *

అల్లూరు రామకృష్ణ జూనియర్ కాలేజి కరస్పాండెంట్ శ్రీ అల్లంపాటి గోపాల్ రెడ్డి 14 తేది హైదరాబాదులో మరణించారు. కిడ్నీల వ్యాధితో ఆపరేషన్ చేయించుకున్న ఆయన, దాని నుంచి పూర్తిగా కోలుకోక ముందే పచ్చ కామెర్ల వ్యాధికి గురై కన్ను మూశారు.

అల్లూరు కంతటికీ పెద్ద రైతుగా ప్రసిద్ధి చెందిన వదాన్యుడు స్వర్గీయ అల్లంపాటి రామకృష్ణారెడ్డి కుమారుడు గోపాల రెడ్డి. మూడేళ్ల నుంచి కాలేజి కరస్పాండెంట్ పని చేస్తున్నారు. అల్లూరు ఎమ్మెల్యే శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి ఆయన మేనల్లుడు. గోపాల రెడ్డికి భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలున్నారు. వయస్సు 54 సంవత్సరాలే.

పై కుటుంబాల వారికి మా సంతాపం తెలియ జేస్తున్నాము.

బజారు ధరలు

బంగారు (8గ్రా)	3,440/-
వెండి (10 గ్రా)	65/-
రిటైల్ ధరలు	
వేరుశెనగనూనె (కేజీ)	30/-

విస్కీ

(5 పేజీ తరువాత)

యూత్త్లై వెలకు, అత్మకూరు, బుచ్చి వంటి పెద్ద పల్లెలలో 45 వేల నుంచి లక్షా 25 వేలకు పెంచారు. కాని ఎవ్వరూ వ్యాపారంలో ఇబ్బంది పడడం లేదు. కారణం అమ్మకాలు పెరగడమే. లైసెన్సు ఫీజుల వల్ల రేట్లు పెంచిన తర్వాత జిల్లాలో ప్రభుత్వానికి ఏడాదికి 3 కోట్లు వసూలౌతున్నది; అదే అంగళ్లను వేలం పెడితే 12 కోట్ల వరకు ఆదాయం వస్తుందని అధికార్ల అంచనా. దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు బ్రాంది అంగళ్ల పని ఎంత హాయిగా, హుషారుగా వుందో!

...మత్య విధానాల మార్పు, సారా నిషేధం వల్ల అంగళ్ల వాగ అధిక లాభాలార్జిస్తున్నా ... కంటే, కరెన్సీ కట్టలు గోతా... కుంటున్నారనడం సబబు. టౌన్‌లో ఒక్కొక్క షాపు నెలసరి నికరాదాయం 10 లక్షలకు తక్కువ లేకుండా వుందంటున్నారు. మందు ప్రియులందరికీ బ్రాందీయే శరణ్యం కావడం, అమ్మకం పన్ను పెంపు దీనికి కారణాలు. పన్ను కట్టేది ఒక వంతైతే, త్రాగుబోతుల దగ్గర దండేది మూడు వంతులు; అందువల్లే నెల్లూరులో వున్నంత రేట్లు రాష్ట్రంలో మరెక్కడా లేవు.

ఇంక పక్క మద్రాసు రేట్లకు, నెల్లూరు రేట్లకు విపరీతమైన వ్యత్యాసం వస్తున్నది. ఒక్క పీటర్ స్కాచ్ బాటిల్ నెల్లూరు కంటే మద్రాసులో 300 నుంచి 400 రూపాయల వరకు తక్కువగా దొరుకుతున్నది. తక్కిన బ్రాండ్‌లూ అంతే. దీని ఫలితంగా మద్రాసు నుంచి నెల్లూరుకు నిత్య స్మగ్లింగ్ సాగుతూంది. సీజన్ టిక్కెట్లు కొని, రైళ్లలో ప్రతి రోజూ నెల్లూరుకు సీసాలు తెస్తున్నారు. ఇంకా లారీల స్మగ్లింగ్ ప్రారంభం కాలేదు. సరిహద్దులలోని ఆరంబాకం వంటి గ్రామాల బ్రాందీషాపుల నుంచి బస్సులలో నిత్యమూ సీసాలు సరఫరా అవుతున్నాయి.

చట్టం ప్రకారం బ్రాందీ షాపులలో గ్లాసుల్లో పోసి విస్కీ, బ్రాందీలు అమ్మకూడదు. అట్లా పోసి అమ్మకుంటే వారికి వ్యాపారమే వుండదు. ప్రతి అంగడిలోనూ అటాచ్‌డ్ గదులుంటాయి. చీప్ లిక్కర్ వచ్చిన తర్వాత రోడ్లనే నిలబడి అమ్మడం అలవాటై పోతున్నది. రిక్షా కార్మికులు, చిన్న చిన్న కూలీలు అంగడి వాకిట్లోనే నిలబడి త్రాగేసి వెళ్తున్నారు. కొన్ని అంగళ్ల దగ్గర ఉడక బెట్టిన కోడిగుడ్ల అమ్మకం కూడా జరుగుతూంది. దీని ఫలితంగా బార్లు మూతపడి పోతున్నాయి. నెల్లూరు టౌన్‌లో ఏప్రెల్ జప్తతల 4 బార్లు తలుపులు మూసుకొన్నాయి. చట్టం ప్రకారం వారు సీసాలు అమ్మకూడదు. విడిగా గ్లాసుల్లోనే పోసి అమ్మాలి. ఆ పని అంగళ్లలోనే జరిగి పోతున్నది. సెలవు దినాల్లో బార్లు ఖచ్చితంగా మూయాలి; మంగళ వారం బంద్. అంగళ్లకూ ఈ నిబంధన వున్నా వారు వెనుక తలుపు నుంచి అమ్మకాలు చేస్తుంటారు. అందువల్లనే బార్లు అంగళ్ల పోటీ తట్టుకోలేక పోతున్నాయి.

సారా నిషేధం విధించింది - ప్రజల్లో త్రాగుడు వ్యసనం మాన్పి వారి ఆరోగ్యం, ఆర్థిక పరిస్థితి మెరుగు చేయడానికి; కానీ వాస్తవంలో జరుగుతున్నది తద్విరుద్ధం. పది రూపాయల సారాయి బదులు 16 రూపాయల విస్కీ కొని కొంప గుల్ల చేసుకోవడంతో పాటు, ఒళ్లు కూడా నాశనం చేసుకొంటున్నారు.

ఇంకొక ప్రక్క దొంగ సారాయి ప్రవాహమూ నిరవధికంగా కొనసాగుతూనే వుంది. ఏప్రెల్ 16 తేది నిషేధం తర్వాత అక్టోబర్ 31 తేది వరకు 1867 దొంగ సారా కేసులు నమోదైనాయి. లక్షా 50 వేల ప్యాకెట్లు పట్టుకున్నారు. 2730 లీటర్ల నాటు సారా, 57 వేల లీటర్ల బెల్లపు వూట, 5700 బాటిళ్ల బుల్లెట్ సోడాలనబడే ఘాటైన నాటు సారా సీసాలు దొరికాయి. 39 టన్నుల బెల్లం స్వాధీనం చేసుకున్నారు. 14 లారీలు 4 జీపులు, ఒక వ్యాను, 20 సైకిళ్లు, 4 మోటారు సైకిళ్లు, ఒక కారు ఎక్సైజ్ అధికారుల పరమైనాయి. మూడు ఆర్టీసి బస్సులనూ సీజ్ చేశారు.

చిత్తూరు, కడప జిల్లాల నుంచి నాటు సారా జిల్లాకు వస్తున్నది. ఎన్ని దాడులు చేసినా అది ఆగడం లేదు. వెంకటగిరి, కప్పురాళ్ల తిప్పలలో నాటు సారా బట్టీలు నిత్యాగ్నిహోత్రం లాగా వెలుగు తున్నాయి. అధికారులు బట్టీలు పగలగొట్టి వచ్చిన ప్రక్క గంటలోనే కొత్తవి వెలుస్తున్నాయట. పిడియాక్ట్ ప్రయోగించి అరెస్టులు చేసినా వారు భయపడడం లేదు. అది తమ జీవనోపాధి అని దబాయిస్తున్నారట.

విశేషమేమిటంటే నాటుసారా సామ్రాజ్యాలనదగిన బ్రాహ్మణ పల్లి, బిరదవోలు, మర్రిపల్లిలలో సారా పేరే వినపడడం లేదు. సూళ్లూరుపేట సామ్రాజ్యమూ అదృశ్యమై పోయింది.

దాడుల వల్ల ప్రయోజనం కల్గక పోవడంతో కప్పురాళ్ల తిప్ప వాసులను సంస్కరించడానికి సారా వ్యతిరేక సభలు పెట్టి నచ్చ చెప్పాలని ప్రయత్నిస్తున్నట్లు ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ శ్రీ దొరైస్వామి చెప్పారు.

సారా నిషేధం ఆఖరుకు కాకులను గొట్టి గ్రద్దలకు వేసినట్లువుతున్నది. జీవన భృతికోసం సారా అంగళ్లు నడుపుకొనే వారి నోరు కొట్టి బడా బ్రాందీ వ్యాపారులకు కోట్లు దోచి పెడుతున్నది నిషేధం.

జమీన్‌రైతు
సంవత్సర చందా రు 100/-
6 నె లలకు రు.50/-
విడిప్రతి - రు. 2.00

బలాది లేహ్యం

200 గ్రాముల సీసా రూ. 40/- మా వద్ద ప్రసిద్ధ ఆయుర్వేద ఔషధములు లభించును.

జనార్దన ఆయుర్వేద ఫార్మశీ
4/607, ఉస్మాన్‌సాహెబ్‌పేట
నెల్లూరు - 524 002.

బాపట్ల డి.ము.కోర్టులో

OS 24/86 E.P. 48/91

గాలి పిచ్చయ్య - DHr

కేతినేని పున్నయ్య వగైరా - JDrs

గుంటూరు జిల్లా బాపట్ల సబ్ డి. లో చేరిన కర్లపాలెం మండలంలో కర్లపాలెంలోని లేటు 1 వ Jd తాలూకు 2 to 6 స్వాధీనములో వున్న Jds తాలూకు జప్తు అయి వేలం కావలసిన స్థిరాస్తి వివరం 15 అ.పొ. 8 1/2 అ వెడల్పు గల 344/A రు గల డాబా కొట్టుకు హద్దులు (తూ) Jdల తాలూకు స్థలం (ద) Jd తాలుకు స్థలం (ప)సర్కారు రోడ్డు (ఉ) కొత్తమాసుభాగ్యమ్మ కొట్టు యీ హద్దులలోని డాబా కొట్టు DHr కిమ్మత్తు రు10000/- Amin value రు 12000/- E.C. దాఖలా అన్యాక్రాంతములు లేవు. వేలం ఉదయం 11 నుండి సాయంత్రం 5గం. లోపల వేలం జరుపబడును.

వేలం వాయిదా 13-12-93

K. Satyanarayana
Advocate for DHr.

ప్రకటన

నెల్లూరు టవున్ నవాబు పేటలోని కుమ్మరి వీధి కాపురస్తులు కొండా విశ్వనాథం గారి భార్య సావిత్రమ్మ, యీమె కుమారుడు చంద్రశేఖరు గార్లు వారి తాలూకు మున్సిపల్ వార్డు నెంబరు 2 డోరు నెం199రు అసెస్మెంటు నెం1578రు గల పెంకుటిల్లు వగైరాలను నాకు 90,000 లకు నాకు విక్రయించు లాగున ఏర్పాటుచేసుకొని 30-6-93 తేదిన విక్రయ అగ్రిమెంటు వ్రాయించి యిచ్చినారు. పై అగ్రిమెంటుకు గాను రిజిష్టరు చేయించమని లాయరు నోటీసు యిప్పించి యున్నాను. లాయరు గారి ద్వారా నోటీసు యిప్పించినను తీసుకొని యింతవరకు మాకు రిజిష్టరు చేయకుండా పైన వుదహరించిన ఆస్తిని యితరులకు పరాధీనము చేయవలెనని ప్రయత్నము చేయుచున్నట్లు తెలియు చున్నది. ఎవరైనా కొనుగోలు గాని, ఇతర విధములైన పరాధీనములు గాని, చేసిన యెడల అట్టివి చెల్లవనిన్నీ నన్ను గాని సదరు ఆస్తిని గాని బద్ధగించవనిన్ని యిందు మూలముగా యావన్మందికి తెలియపర్చడమైనది.

గుంజి శాంతమ్మ

BUMPER
OFF SEASON &
FESTIVAL DISCOUNT
Rs. 1100-00
AND MORE
BUY NOW
Kelvinator
90 / 165 / 310 Ltrs.
Authorised Sales & Service Dealer:
SAINATHAN & CO. NELLORE. Ph: 25078. Estd: 1939.

శివారెడ్డి పద్యాలు

మాగుంట

[illegible] దర్గాలో మొదలోడు
పెద పారలంకె [illegible] మెండు
మారు మ్రోగుతుంది మాగుంట చరిత్ర
ఆంధ్ర రాష్ట్రమందు అన్నిదిశల

ఎంత మందిలేరుఆయ్యాంధ్రరాష్ట్రంలో
లక్షలున్నవారు లాకియుర్గు
నీప్రతిష్ట వేరు నీవేరు మాగుంట
నీకు నీవెసాటి నీవు మేటి!

ఇందిరా గాంధి జన్మదినము

తల్లి ఇందిరమ్మ తాను బుట్టకపోతె
గాంధి [illegible]
రంతవేసి నెహ్రూ రంగంలో దిక్కుంటె
ఇండియాకు యింక [illegible]

ఇండియాకు గొప్పయిలవేల్పు, కోట్లాది
దనము ఇండియాకు ధర్మకొంత
పూలు పత్రి బెట్టి పూజియర
అయమ్మపాదపద్మములకుప్రణతు లియరా!

జాట్లు బట్టుకోని పొట్లాడుకుంటుంటె
నాటుమాటు [illegible] సైగ్గ సైగ్గ
పత్రికల్లో జూచి పరితాప పడ్డాను
అంతానిజము, కారు కొంత నిజము;

పి.వి. నరసింహారావు

అయ్యరో ప్రధాని! అరుగనోడిరి పాపం
మంత్రి పదవులిచ్చి మనిచెదివు
కవిక వాక్కు పోస్టు కల్పిస్తె, దయచేస్తె
ఏహార్ది నష్ట మెంతోర్ది!

రమణారెడ్డి (మొగల్లూరు)

దేవుడన్న తనకు దేవాలయాలన్న
[illegible]
కవిని నేను నీకు కాకుండా బొయ్యెనా
కలసిరాల [illegible] కాలమహిమ!

సీతమ్మ

చిన్న చితకగాదు శ్రీరామ చంద్రుండు
పెద్ద మనిషి నిన్ను పెండ్లియాడి
[illegible] తెలిసి గూడ నిన్ను బాధించాడు
తల్లిసీత! దాన్ని తరచరాదు!

ప్రభుత్వం దివాలా

(మొదటి పేజీ తరువ)

కనబడుతోంది. త్వరలోనే ఐయంఎఫ్ఎల్ వ్యాపారాన్ని కూడా స్వాధీనం చేసుకుంటే ఖజానాకు కొంత వెసులు బాటు కలుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

ఇలా వుండగా రాష్ట్ర ఖజానా పరిస్థితిని బట్టి కొన్ని పొదుపు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఉద్యోగులకు లభిస్తున్న ప్రయాణపు అలవెన్సు (ఎల్.టి.సి.) పై పరిమితులు విధించారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకునే వారికిచ్చే అడ్వాన్సు ఇంక్రిమెంటును ఇక మీదట ఇవ్వరట. ఉద్యోగుల మీదనే కోత అస్త్రాన్ని మొదట ప్రయోగించటం వల్ల ఉద్యోగుల్లో అసంతృప్తి నెలకొంది. ఉద్యోగుల అలవెన్సులపై కోత విధించటం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి అదా అయ్యేమొత్తం చాలా స్వల్పమే. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దుబారా ఖర్చులో ఈకోత ఒక శాతం కూడా వుండదని, రాష్ట్ర ప్రభుత్వం కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుందని ఉద్యోగ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. రాష్ట్ర మంత్రులకు, ఎమ్మెల్యేలకు, కార్పొరేషన్ ఛైర్మన్లకు లభిస్తున్న సౌకర్యాల కంటే ఎన్జీవోల అలవెన్సులు దుబారాగా తోచటం రాష్ట్ర ప్రభుత్వ వివక్షతను వెల్లడిస్తోందని ఉద్యోగ సంఘాలు అంటున్నాయి.

ప్రభుత్వ కార్యక్రమాల అమలులో జరుగుతున్న అవకతవకలను సరిదిద్ది ప్రభుత్వానికి పన్నుల రూపంలో రావాల్సి వున్న మొత్తాలను చిత్తశుద్ధితో అమలు చేస్తే రాష్ట్ర ఖజానాకు ఈ దుస్థితి వాటిల్లి కాదని ఉద్యోగ సంఘాలు అంటున్నాయి.

ఇలా వుండగా మైనర్ ఇరిగేషన్ పథకాల్లో గత మూడేళ్లలో 80 కోట్ల రూపాయల మేరకు నిధుల్ని స్వాహా చేశారని, ఈ పథకాల పేరుతో నిర్మించిన చెక్ డ్యామ్‌లు, సాగునీటి చెరువులు కొట్టుకు పోయాయని సాక్షాత్తు మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి [illegible] ప్రకటించారు. అలాగే [illegible] శాఖలో అదనంగా [illegible] వున్న 20 డివిజన్లను, మూడు సర్కిళ్లను రద్దుచేస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను ఉపసంహరించు కోవాలని నిర్ణయిం చడం వల్ల కోట్ల రూపాయలను జీతభత్యాల కింద సిబ్బందికి వృధాగా చెల్లించాల్సి వస్తోంది. ఇటువంటి అవకతవకల్ని పక్కనపెట్టి రాష్ట్ర ప్రభుత్వం పిచ్చుక మీద బ్రహ్మాస్త్రంలా ఉద్యోగుల నోట్ల కొట్టడం అన్యాయమని ఉద్యోగ సంఘాలు నిరసన వ్యక్తంచేస్తున్నాయి. అంతేకాకుండా ఉద్యోగుల వేతన సవరణ వల్ల 450 కోట్ల రూపాయల భారంపడుతోందని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడంలో నిజంలేదని, వాస్తవానికి 170 కోట్లు మాత్రమే అదనపు భారం పడ్తోందని ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి. ఈ నేపధ్యంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం ప్రకటించాలని ఉద్యోగ సంఘాలు, తెలుగుదేశం, బిజెపి, ఇతర ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. కాగా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా దివాళా తీసిందని, ఈ ప్రభుత్వానికి కొనసాగే హక్కు లేదని తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి ఎన్. చంద్రబాబునాయుడు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల మాట ఎట్లావున్నా వచ్చే రెండేళ్లలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరింత దిగజారిపోయే ప్రమాదం కనిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఎమర్జెన్సీ విధించి సాధ్యమైనంత వరకు అవకతవకల్ని సరిదిద్దుకొని రాబడి పెంచుకుంటే తప్ప ఈ దుస్థితి నుంచి బయట పడటం కష్టం.

మంత్రులు

(మొదటి పేజీ తరువ)

కల్తీసారా కిక్కు రాష్ట్ర ప్రభుత్వాన్ని [illegible]టంలో పడేసింది.

అయితే ముఖ్యమంత్రి ఈ దారుణం పట్ల స్పందించిన తీరు విచిత్రంగా వుంది. జనం చచ్చింది కల్తీసారాయి వల్ల కాదట. చీప్ లిక్కర వల్ల చచ్చారట. అంటే కల్తీ సారాయికి మాత్రం రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తుంది. కల్తీ లిక్కర్‌తో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదు? ఇంతకూ కల్తీ సారాయికి, చీప్ లిక్కర్‌కు మధ్య వున్న తేడా ఏమిటి? సారాయి స్వదేశీ అయితే లిక్కర్ విదేశీ; కానీ స్థానికంగా తయారైన చీప్ లిక్కర్ వల్లనే కదా! జనం చచ్చింది? సారాయి నిషేధం తర్వాత కల్తీ భూతం సారాయి రూపంలో, లిక్కర్ రూపంలో తన వికృత రూపం విస్తరించి వుంది. మరి ముఖ్యమంత్రి గారి భావం ఏమిటో ఆ తిరుమలేశుడికే తెలియాలి! ఏదైతేనేం కల్తీసారాయి వల్ల జనం చనిపోక పోయినా న్యాయవిచారణకు ఆదేశించానని చెప్పుకొని ముఖ్యమంత్రి తన 'ఉదార' బుద్ధిని చాటుకున్నారు.

ముఖ్యమంత్రిగారి కోణం నుంచి ఆలోచించినా ఈ దారుణం వెనక ఆయన మంత్రి వర్గంలోని ఇద్దరు మంత్రుల ప్రచ్ఛన్న హస్తం వుందన్న ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలు కూడా కాంగ్రెస్ అంటే గిట్టని ఇతర పార్టీ వాళ్లు చేసినవి కావు. సాక్షాత్తు తమ పార్టీకి చెందిన బాధ్యత గల ప్రజాప్రతినిధులు చేసినవే. ఈవిషయంలో ముఖ్యమంత్రి స్పందన ఏమిటి? న్యాయ విచారణలో తన మంత్రివర్గ సహచరుల పాత్రను కూడా ఒక అంశంగా నిర్ణయిస్తారా? లేక మంత్రుల్ని కాపాడుకొని మొక్కుబడిగా న్యాయవిచారణ జరిపిస్తారా?

డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, వరదరాజుల రెడ్డి ఆరోపణల ప్రకారం మంత్రి దివాకర్ రెడ్డి చీప్‌లిక్కర్ [illegible] తయారుచేయించి అనంతపురం జిల్లాలోనే గాక కడప జిల్లా ప్రొద్దుటూరు, మైదుకూరు, జమ్మలమడుగు, పులివెందుల తదితర ప్రాంతాల్లో విక్రయిస్తున్నారట. కర్నాటక నుంచి రెక్టిఫైడ్ స్పిరిట్ తాడిపత్రి (దివాకర్ రెడ్డి స్వస్థలం) కి తెప్పించి అక్కడే చీప్ లిక్కర్‌ను తయారు చేస్తున్నారట. గతనెలలో ఎక్సైజ్ శాఖ అధికారులు జరిపిన దాడుల్లో మంత్రి దివాకర్ రెడ్డి వర్గీయుల ఇళ్లల్లో స్పిరిట్, ఇతర సామాగ్రి దొరికిందట. ఇలావుండగా మాజీ ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి మంత్రి రవీంద్రా రెడ్డి మీద తీవ్రమైన ఆరోపణలు చేశారు. మైదుకూరులో మంత్రి అండదండలతోనే చీప్‌లిక్కర్ అమ్మకాలు జరుగుతున్నాయని, మంత్రి వర్గానికి చెందిన కుల్లాయిశెట్టి, మంత్రి బంధువులు ఈ దారుణానికి ఒడిగడ్తున్నారని ఆయన ఆరోపించారు. ఇటీవల చీప్ లిక్కర్ అమ్ముతున్న కారణంగా శ్రీనివాసులు అనే వ్యక్తిని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో నిర్బంధించగా రవీంద్రారెడ్డి మద్దతుదారుడు, సారాయి కాంట్రాక్టరు కుల్లాయిశెట్టి, మంత్రి సమీప బంధువు రామసుబ్బారెడ్డి వెళ్లి సర్కిల్ కార్యాలయం నుంచి బలవంతంగా శ్రీనివాసుల్ని తప్పించారని ఆయన ఆరోపించారు.

అటు రవీంద్రా రెడ్డిపైన, ఇటు దివాకర్ రెడ్డిపైన చేసిన ఆరోపణలు తీవ్రమైనవి కాబట్టి ముఖ్యమంత్రి ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

□

ప్రతిక్షణం ఛిద్రమై

భయం పునాదిగా
బతుకులు మొలుస్తాయిక్కడ-
జీవన బింబం ప్రిదిలి
అనేక పార్శ్వాలై వ్రేలాడుతుంటుంది.
కంటిలో కలుక్కుమన్న దృశ్యం
[illegible]లు ఫ్రేములుగా
సంచితమవుతోన్నచప్పుడు
కలవర పెడుతుంది
గాఢ సుషుప్తిలో సైతం
చేదు కురిసిన మెరుపు
తటిల్లు మంటుంది.
ప్రతిక్షణం ఛిద్రమై
మంకెనపువ్వై వికసిస్తుంది
ఈ సమయం నమ్మలేనిది
ఒక్క మన నీడేకాదు
మంచు బిందువునూ-
ఆనవాలు మిగుల్చుకోనిది
ఒక్క మరణమే కాదు
మనుగడనూ-

-వంజవాక సతీష్‌కుమార్.

జీవితంలో జీరోలు

గిద్దలూరు గోపాలరావు

ఆకాశవీధిలో
విహరించే విమానం
[illegible]
ఆకాశ మార్గం మాని
అకస్మాత్తుగా
దూసుక పోయింది
భూగర్భంలోకి కొంత
వెంకటగిరి చెంత
[illegible]టరిగా కాదిదంతా
దాదాపు మూడు వందల
ప్రయాణ బృందంతో
ఇదే అదననుగాని
జాక్‌పాట్ కొట్టొచ్చుని
ఆనందంతో పొంగిపోతూ
తన ఉనికిని ఉసిగొల్పుతూ
ఒక్క ఉదుటున
మనో వేగంతో
వాహన మెక్కిపాశం బట్టి
దూసుక వచ్చాడు
ప్రమాద స్థలంలోని
విమానం లోనికి
ప్రాణాలు తియ్యటమే
పరమ లక్ష్యంగా గల
యమ ధర్మరాజు
తన మృత్యు తాండవానికి
ఇంతలో ఎదురు పడ్డారు
ఎదురు లేని సినీ హీరోలు
చిరంజీవి, బాలకృష్ణలు
సినీ వీరనారి విజయశాంతి
గుర్తుకొచ్చాయి హీరోల
కరాటే ఫైటింగులు
కరుకైన ముష్టి ఘాతాలు
దడపుట్టింది గుండెల్లో
గుండెలు బ్రద్దలు కొట్టారని
కండలు పిండి చేస్తారని
ఇంతే సంగతులు
పరుగు లంఘించాడు
పలాయనం చిత్తగించాడు
దాదాపు మూడొందల మంది కండి
భూమ్మీద ఇంకా నూకలుండీ
ప్రాణాలు దక్కాయి సుమండీ
పాపం! తెలియదు
ఆ యమధర్మరాజుకు
ఈ సినిమా హీరోలు
నిజ జీవితంలో జీరోలని !

పంచాంగము

డిసెంబరు 2 తేది జ్యేష్ఠ కార్తె ప్రారంభము

ముహూర్తములు

డిసెంబరు 2 తేది ఉదయం 10.40 గంటలకు మకర లగ్నమున ఉపనయన, వివాహ, గృహారంభ, వ్యాపార ప్రారంభములకు సుముహూర్తమున్నది.

నవంబరు తిథులు

కార్తీక శుద్ధ
తే 27 శని త్రయోదశి ఉ.గ. 8.00 వ
తే 28 ఆది చతుర్దశి ఉ.గ. 9.50 వ
తే 29 సోమ పూర్ణిమ ఉ.గ. 11.15 వ
కార్తీక బహుళ
తే 30 మంగళ పాడ్యమి ఉ.గ. 12.15 వ

డిసెంబరు తిథులు

తే 1 బుధ విదియ ఉ.గ. 12.46 వ
తే 2 గురు తదియ ఉ.గ. 12.45 వ
తే 3 శుక్ర చతుర్థి ఉ.గ. 12.10 వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఎ

సవరణ

29.10.93 తేది జమీన్‌రైతు 7వ పేజి టి.వి.శేషయ్య - చెల్లదు ప్రకటనలో తప్పుల [illegible] శేషయ్య కుమారుడు టి.వి. శేషయ్యకు బదులు తప్పుల వెంకట సుబ్బయ్య కుమారుడు టి.వి. శేషయ్య అని చదువుకోవలెను.

-మేనేజర్ -జమీన్‌రైతు

సినిమాలపై కసితో నాగిరెడ్డి పునఃప్రవేశం!

అలనాడు బొంబాయి, బెంగాలీ చిత్రాల స్థాయిలో తెలుగులోనూ చలన చిత్రాలు ఉత్తమ ప్రమాణాలతో తయారవ్వాలనే మహత్తరమైన లక్ష్యంతో బి.ఎన్.రెడ్డి, నాగిరెడ్డి, చక్రపాణిగార్లు ఆసియాలోనే బ్రహ్మాండమైన వాహినీ, విజయా స్టూడియోసను నెలకొల్పారు. ఈనాడు చిత్రనిర్మాణ వ్యయం ఎగబ్రాకి, చిత్రాలస్థాయి దిగజారినందుకు బి.నాగిరెడ్డి ఇటీవల ఎంతో మనఃఖేదం చెందారు. "రేపులు, సెక్స్, అసభ్య సన్నివేశాలు, ప్రేలుళ్లు, హింసతో సినిమాలు నింపేస్తున్నారు. ఆర్టిస్టుల డామినేషన్ ఎక్కువైపోయింది. కనీవినీ ఎరుగని కోటిరూపాయల పారితోషికం గురించి వింటూంటే, ఎంత అనారోగ్యకరమైన వాతావరణం నెలకొనివుందో ద్యోతకమవుతోంది. కాలానుగుణంగా మారుతున్న ప్రేక్షకుల అభిరుచులకు తగ్గట్లు సినిమాలు తీస్తున్నామని అనడం కుంటిసాకు. తెలుగు సినిమారంగం స్థాయిని పెంచిన గూడవల్లి రామబ్రహ్మం, పి.పుల్లయ్య, సి.పుల్లయ్య, వై.వి.రావ్, హెచ్.ఎం.రెడ్డి, చక్రపాణిగారిలాంటి ప్రముఖులు ఈనాడు ఉంటే, ఇప్పటి చిత్రాలకు ఎంతగా బాధపడి ఉండేవారో. ప్రేక్షకుల అభిరుచికి తగ్గ చిత్రాలన్న నెపంతో వాణ్యత లోపించిన, సమాజాన్ని చంపేంతటి చిత్రాలు తయారవ్వాలా? ప్రేక్షకుల అభిరుచిని ఇదివరకటి స్థాయికి పెంచే చిత్రాలను రూపొందించాలనే తలంపుతోనే 15 ఏళ్ల తర్వాత మళ్లీ సినిమారంగంలో ప్రవేశిస్తున్నాను. సబ్సిడీలు, రాయితీలు రాకపోయినా మద్రాసునుంచే అత్యుత్తమమైన చిత్రాలను రూపొందించి, అన్ని తరగతుల ప్రేక్షకులనూ ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తాం" అని 82 ఏళ్ల బి.నాగిరెడ్డిగారు అన్నారంటే

మద్రాసు సినిమా వార్తలు

ఆ దృఢనిర్ణయం వెనుక ఎంతటి ప్రణాళికలు, పథకాలు వున్నాయో ఊహించుకోవచ్చు. అర్థబలం, అంగబలం ఉన్న ఆయన సదాశయాలను గుర్తించి, ఆయన బాటలో పయనించాల్సిన బాధ్యత చిత్రనిర్మాణంలోని ప్రతి ఒక్కరిమీదా కూడా వుంది. తెలుగు సినిమా రంగానికి మళ్లీ మంచిరోజులు రావాలి. ఈ విషయంలో ప్రేక్షకుల సహకారం కూడా ఎంతైనా అవసరం.

సత్యనారాయణ అసంతృప్తి

"ఆ రోజుల్లోనూ, ఈ రోజుల్లోనూ ఎవరైనా డబ్బు కోసమే నటిస్తున్నారు. ఐతే, ఆ రోజుల్లో ఇతర నటులతో పోటీ పడి నటించాలనే ఉత్సాహం ఉండేది. ఈ రోజుల్లో అదేది? అసలు ఇప్పుడు నేను నటిస్తున్న చాలా చిత్రాల కథలు నాకు ముందే తెలీదు. నా పాత్ర గురించి పొత్తిగా తెలియదు. హీరోకి మాత్రం ముందుగా కథ చెప్తారు; కథ నచ్చకపోతే హీరో కాల్‌షీట్లు ఇవ్వడు గనుక. మిగతా పాత్రధారులకు కథ తెలియడం అనవసరమని చాలామంది అభిప్రాయం. నాలాంటివారు షూటింగ్‌లకు వెళ్తాం. అప్పుడు డైలాగ్‌లు ఇస్తారు. యాక్షన్ ఏమిటో చెప్తారు. ఒకసారి రిహార్సల్. వెంటనే టేక్... ఆ తీయబోయే సన్నివేశానికి ముందు సీక్వెన్స్ ఏమిటో, తరువాత సీక్వెన్స్ ఏమిటో అడిగామనుకోండి - చాదస్తపు నటుడి కింద జమ ఒంతేకుమించి చెప్పలేం కంఠశోష తప్ప మరే ప్రయోజనమూ ఉండదు" అన్నారు కైకాల సత్యనారాయణ.



పోలీస్‌లాకప్‌లో వినోద్‌కుమార్, విజయశాంతి

మీనా ఆనందం!

"నిరుడు దీపావళి పండుగ ఎంత భోరగా జరుపుకున్నానో ఈ ఏడు అంత జోరుగా జరుపుకున్నాను." అంది మీనా. షూటింగ్ స్పాట్‌లో కాస్త గ్యాప్ దొరికితే చాలు - ఆ అమ్మాయి ఎన్నో విషయాలను చెప్తూంటుంది. "ప్రతిసారీ దీపావళి పండుగప్పుడు నేను మద్రాసులో ఉండడం మామూలు. బోలెడు టపాసులు కాలుస్తూంటాను. నిరుడు దీపావళికి 'చంటి' చిత్రం షూటింగ్ కోసం రాజమండ్రి దగ్గరున్న రాజోలులో ఉండిపోవలసివచ్చింది. నిర్మాత పెద్ద స్వీట్ల పేకెట్‌ను తెప్పించారు. స్వీట్లు నేను ఒక్క ముక్కయినా నోట్లో వేసుకోను. ఒళ్లొస్తుందని భయం. ఆ రాజోలులో టపాసులు ఎక్కడా దొరకలేదు. ఆఖరికి నేనేం చేశానో తెలుసాండీ ? మామూలు అగ్గిపెట్టెలు తెప్పించి, ఒక్కొక్కపుల్ల వెలిగిస్తూ కాలక్షేపం చేశాను. నా పరిస్థితి చూసి ఆ ఊళ్లో ఒక సంపన్నుల గృహిణికి జాలి కలిగినట్లుంది. వెంటనే తన నౌఖరు చేత రాజమండ్రి నుంచి బోలెడు టపాసులు తెప్పించి ఇచ్చింది. నాకు కల్గిన ఆనందం అంతా ఇంతాకాదు. ఆ రాత్రి చాలాసేపటివరకు అవన్నీ కాలుస్తూ గడిపాను. షూటింగ్ పూర్తయి, ఆ ఊరినుంచి తిరిగొచ్చేటపుడు ఆ మహిళకు మరీ మరీ థాంక్స్ చెప్పాను." అంది మీనా.

"పునర్దన్న" విజయశాంతి ఊరట

నవంబర్ 15వ తేదీన విమాన ప్రమాదం నుంచి బయటపడ్డ వైనం వివరస్తూ విజయశాంతి "నేను ముందు వరుసలో కూర్చొనున్నా. చిరంజీవి దగ్గరగా కూర్చున్నారు. ఇద్దరం ఏదో మాట్లాడుకుంటున్నాం. కాని విమానం సవ్యంగా

కొరవ 11 పేజీలో



ఈతముక్కల రామిరెడ్డి

జననం: 1898 మరణం:1986

స్మృత్యంజలి

మా అభివృద్ధి కారకులు,
నిరంతరం మా హృదయాలలో నిలచిపోయిన

ఈతముక్కల రామిరెడ్డి గారు

బుచ్చిరెడ్డి పాళెం

ఏడవ వర్థంతి 25.11.93 తేది
వారికి మా శ్రద్ధాంజలి ఘటిస్తూ

- కుటుంబసభ్యులు

నెల్లూరు సంగతులు

(4 పేజీ తరువాయి)

వారి పాలన ఆలనలతో సరిపెట్టుకొంటున్నారు. కాని ఆక నుంచి అటువంటి ప్రతి పారవ మాని ఆ ధనాన్ని బలహీన వర్గాల సంక్షేమం కొరకు ఖర్చు చేసి ప్రజాభిమానం చూరగొని రాజకీయాల్లోకి రావాలన్నారు. అధ్యక్షత వహించిన మాదాల గోపాలయ్య మాట్లాడుతూ జిల్లాలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వైశ్య ప్రముఖులను గుర్తించి సన్మానించ దలచామని, ఆ స్ఫూర్తితో మరెందరో దాతలు సేవా కార్యక్రమాల్లోకి రాగలరని నమ్మకం. అందువల్లే 25 ఏళ్లుగా సొంత ధనంతో నిర్వహిస్తున్న హోమియో వైద్యశాలకు నూతన భవనం నిర్మించి ఇచ్చిన బి.సి. కస్తూరి శెట్టిని సన్మానింప చేస్తున్నామని చెప్పి అందిరా కృష్ణ చేతుల మీదుగా ఆ పని కానిచ్చారు. వైశ్య ప్రముఖులు వొమ్మిన సుబ్రహ్మణ్యం, సి.సి. సుబ్బరాయులు శెట్టి, చిరళ్ల వెంకటేశ్వర్లు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కృష్ణమీరా గ్రంథావిష్కరణ

18 తేది టౌన్‌హాల్‌లో కృష్ణమీరా నాటక గ్రంథాన్ని ఆంగ్ల దర్బార్ ఖత్రి అధినేత అందిరా కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో కృతికర్త అనంత పద్మనాభ రావును కృతి భర్త వొమ్మిన సుబ్రహ్మణ్యం సన్మానించారు. మాజీ శాసనసభ్యులు కె.వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించగా రిటైర్డ్ జిల్లా జడ్జి కె.పి. నారాయణ రావు, రోటరీ క్లబ్ గవర్నర్ దొడ్ల భాస్కర రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం శ్రీ శ్రీనివాస నాట్యమండలి వారు ఈ నాటకాన్ని ప్రదర్శించారు. ఇందులో ఆకాశవాణి కళాకారిణి సరస్వతి లక్ష్మణ్ భర్త మీరాగా, భోజరాజుగా పారగోపాల్, విక్రంగా వి. శ్రీనివాస రావు, ఐశ్వర్యగా చంద్రసేన, తులసీదాసుగా మస్తానయ్య, ద్వారకాస్వామిగా డాక్టర్ సుందర్ వాగీశ్వర రావు నటించారు. చాలా రోజుల తరువాత టౌన్‌లో ప్రదర్శించిన సంగీత రసమయ నాటకమైనా ప్రేక్షకులు కరవు కావడం విచారం.

రైలర్ల సభ

ఎంత కష్టపడ్డా ఎదుగు బొదుగు లేని జీవితాలను అనుభవిస్తున్న రైలర్లు తమ కష్టాలు తీర్చుకొనేందుకు ఏకమై సమైక్యతతో పోరాడాలని ప్రతిన బూనారు. 21 తేది టౌన్‌హాల్‌లో పట్టణ రైలర్స్ మహాసభ నిర్వహించి వివిధ తీర్మానాలు చేశారు. వయస్సు మళ్లాక వృత్తిలో కొనసాగలేరని అందువల్ల రైలర్లకు ప్రభుత్వ వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయడంతో పాటు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర రైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ప్రధానోపన్యాసకుడిగా విచ్చేసిన సెంట్రల్ అధికారి కె.వి. రావు మాట్లాడుతూ రైలరింగ్ శిక్షణా కేంద్రాలలోని రైలర్లు మిషన్లు కొనుక్కొనేందుకు సెంట్రల్ ఋణాలు ఇస్తున్నామని వాటిని తిరిగి కట్టి మళ్లీ ఋణ సౌకర్యం పొంద వచ్చన్నారు. పినాకినీ గ్రామీణ బ్యాంకు మేనేజర్ కె. హరినారాయణ, న్యాయవాది అబ్బాయి రెడ్డి, రైలర్స్ యూనియన్ నాయకుడు అహ్మద్ బాషా, శ్రీనివాస రావు వేదిక పై ఆసీనులయ్యారు.

50 ఏళ్ళ క్రితం

3 పేజీ తరువా

పెద్దమనస్సు చేసుకొని ఈ బంగళాను కొన్న క్రయమునకు యివ్వసంకల్పించిన ఈ కమిటీ సభ్యులలో ఒకరైన రేబాల పట్టాభిరామి రెడ్డిగారి ఉదార చరితానికి మండలీయులు సదా కృతజ్ఞులుగా తప్పరు.

కమిటీ వారికృపికి మండలీయులెల్లరు దోహద పెట్టి పచ్చె జాలికి ఫాస్ట్యాలు ప్రారంభించెట్టు చేయుప్రార్థ.

నెల్లూరు టవున్‌లో

వినాయకలో - ''మంగమ్మ శపథం'' 17 తేది గరిక జితుంది.

కొత్తహాలులో - హిందీ చిత్రం 'ఖైదీ' రేపటి నుంచి.

సణుగుడు

(4 పేజీ తరువా)

ప్రపంచ బ్యాంకు సలహాదారులుగా పంపించాలని రాష్ రలాటా మిలం గొంతు చించుకొని వాదించారు. ప్రపంచంలో ఏ దేశ ఇంజనీర్లయినా సిమెంటు, స్టీలు వాడి వెదురు గడల శక్తితో వంతెనలు నిర్మించ గలరేమో చెప్పమని సవాల్ విసిరారు.

పాపమతడు ఎంత కష్టపడి వాదించినా న్యాయమూర్తికి రుచించలేదు. శిక్ష వేయాల్సిందే నన్నాడు. భారత శిక్షా స్మృతి ఈ ప్రజ్ఞా కోర్టుకు వర్తించదని, కొత్త శిక్షలు విధించాలని క్రింద నుంచి ప్రజలు కేకలు, ఈలలు వేశారు. దాని పైన చర్చ జరిగింది. పురాణాలు నమ్మే వేద భూమి కాబట్టి, పురాణాలు చెప్పే నరకలోకపు శిక్షలు పరమోత్తమమైనవని కొందరు వాదించారు. నూనె బాండలిలో వేయించడం, సున్నపు పాతరలో పుటం పెట్టడం వంటివి మాట్లాడారు. కళేబరాలను గాలికి వదిలేస్తే రాబందులు కూడా తిరిగి బ్రతికి వచ్చి తమనెక్కడ పీక్కు తింటారోనని దగ్గరకు రావడానికి భయపడే ఇటువంటి వారి కోసం ఖరీదైన నూనె దండగ చేయడం అన్యాయమని ఒకవర్గం హితం చేసింది. జైలు శిక్ష వేస్తే ఇప్పటికే వీరు తిన్న ప్రజా ధనానికి జైలు తిండి అదనమౌతుందని వద్దనుకున్నారు. కొరడా దెబ్బలు కొడితే, ఖరీదైన ఆస్పత్రులలో వైద్యం చేయించుకొని జల్సాగా బ్రతుకుతారని కూడదనుకున్నారు. చివరికి అందరూ ఒక నిర్ణయానికి వచ్చారు. వారిని వేదిక మీద వరుసగా నిలబెట్టి, ప్రజలలో నుంచి వంద మంది ఎంపిక చేసి, కేకరించి ముఖాన ఉమ్మేయించాలన్నది శిక్షగా నిర్ణయమైంది. ఉమ్మేయడానికి నేనంటే నేనని ముందుకు వస్తున్న జనాన్ని అదుపు చేయలేక హాజరైన వారికి చీటీలిచ్చి లాటరీ నడిపి వందమందిని ఎంపిక చేశారు. అందుకే వారినట్లా వేదిక పై నిలబెట్టి వుంచేరి. ఉమ్మేసే ఛాన్సు తగిలిన వారు జనం దృష్టిలో హీరోలై పోయారు. ఎన్నికలలో గెల్చినంత సంబరంగా వారు ఉబ్బి పోతున్నారు.

శిక్ష అమలైన తర్వాత రోడ్ల శాఖ అధికారులను ఆర్టీసి బస్ వెనుక సీటులో కూర్చోబెట్టి నెల్లూరు టౌన్ రోడ్ల మీద కాని, నాయుడు పేట రోడ్ల పై కాని ఆరు ట్రిప్పులు అరవై కిలో మీటర్ల స్పీడులో త్రిప్పాలని; పిడబ్ల్యుడి అధికారులను వానలు పడే సమయంలో అలవలేరు డ్యాం కాంక్రీటు కట్టడం దగ్గర ''సురక్షితంగా'' వదలి పెట్టాలని తీర్పు చెప్పి న్యాయమూర్తి ఇంటికి వెళ్లి పోయారు.

(నిన్న రాత్రి నాకు వచ్చిన కల ఇది; ఇట్లా నిజంగా జరిగితే ఎంత బాగుంటుందో!)

National నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరికొత్తగా 'టాప్ సీల్' తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాడ్ బాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిటా ఎలక్ట్రిక్ – జపాన్ వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రొడక్ట్స్ తయారీ దారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది.



National నిప్పో

ప్రపంచ ప్రసిద్ధి చెందిన జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్ వారి సాంకేతిక విధానంతో తయారు చేయబడింది.

గుడ్డలిప్పి బూతును తెరపై ఆవిష్కరించారు!

విడుదలకు ముందే 'ఛోళీకే పీచే క్యాహై' పాటతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'ఖల్‌నాయక్' హిందీ చిత్రాన్ని ఫత్తు ఎంటర్ (క్రెనర్ల జాబితాలో చేర్చవచ్చు. వినుల విందైన పాటలే ప్రధానాకర్షణగా నిలచిన ఈ చిత్రంలో సాగతీసిన కథకు పలు జిమ్మిక్కులు తోడు చేసారు. సమాజంలో దుర్మార్గులుగా కీర్తింపబడే వారిలో సైతం మానవత్వముంటుందని. ప్రేమకోసం వారి హృదయం పరితపించి పోతుందని. అటువంటి వారిలో కర్కు లాలనలతో మార్పు తెచ్చి జన జీవన స్రవంతిలోనికి తీసుకరావచ్చునని చివరికి దర్శకుడు నీతి చెప్పాడు. సినిమాహాలు వైపు జనాన్ని ఆకర్షిస్తున్న 'ఛోళీకే పీచే క్యాహై' పాటలోని పద గుంభనలో కవి చమత్కారం కనపడ్తా. వెండితెరపై అశ్లీలం వెల్లి విరిసింది. ఈ పాటలో నర్తించిన మాధురీదీక్షిత్, నీనాగుప్తాలు ఎదురెదురుగా ఎదలతో ఢీకొట్టు కోవడంమాధురి నడుము సొంపులు, తన్మయత్వపు మూల్గులు, లంగా ఎత్తి చూపడాలు; నీనాగుప్త కనిచూపులు, మూతి ,విరుపులతో పాటు, సైడ్ డ్యాన్సర్ల నగ్నపు వీపుల్లో అసభ్యత లేదని- సెన్సార్ సభ్యులు సర్టిఫికెట్ ఇవ్వడమే విస్తు పోవాల్సిన విషయం హైకోర్టు క్లీన్ సర్టిఫికెట్ ఇవ్వడం ఇంకా ఆశ్చర్యం. మగువలను అంగడి బొమ్మల్లా వెండి తెరపై ఆవిష్కరించారని సాంప్రదాయ వాదులు నన్నాయి నొక్కులు నొక్కినా.. యువతరం హృదయాల్లో రేకెత్తించిన హోరు ముందు ఇదెంత అని సమాధాన పడాలి కాబోలు! ఇందులోని హీరో లాఠీలతో కుళ్ల బొడిచినా చలించక నవ్వుతూనే వుండే విడ్డూరాలు ఎన్నోవున్నా, విడుదలకు ముందు, తర్వాత సంచలనం సృష్టించిన పాట, హీరో వాస్తవ జైలు జీవితం, స్టారడమ్ సినిమాను విజయపథాన నడిపాయి.

భల్లూ బలరామ్ (సంజయ్ దత్) దేశభక్తుల కుటుంబంలో పుట్టినా రోషిమహంతా ప్రభావం వల్ల 'ఖల్ నాయక్' గా మారిపోతాడు. దేశంలోని పలుహత్యలు, హింసాత్మక సంఘటనలకు పాల్పడిన భల్లూను అతికష్టం మీద పోలీసులు పట్టుకొని ప్రత్యేక అధికారి రాజకుమార్ సిన్హా (జాకీ ష్రాఫ్)కు దర్యాప్తు బాధ్యతలు అప్పగిస్తారు. మంచిగా, చెడ్డగా చెప్పినా తమ నాయకుడి ఆరా చెప్పని భల్లూ తెలివిగా ఒకరోజు జైలు నుండి తప్పించు పోతాడు. ఈ వివాదంలో విమర్శల పాలైన తన ప్రియుడి పరువు నిలుపను ఇన్స్పెక్టర్ గంగా (మాధురీ దీక్షిత్) తన మిత్రురాలు చంపాదేవి (నీనాగుప్త) సహాయంతో 'ఛోళీకే పీచే క్యాహై' అంటూ పాడి భల్లూ మనసుదోచి అతని పరివారంలో కలిసిపోతుంది. పోలీస్ గణమంతా భల్లూ వేటలో మునిగిన సమయంలో అజ్ఞాతంగా అతనికోసం తపించే తల్లి

ఖల్‌నాయక్

అల్లూరురహీం

భారతి (వహీదా రహ్మాన్) పోలీసుల వలలో చిక్కు కుంటుంది. ఆమెను చూసిన రాజకుమార్‌సిన్హా తన టీచర్‌గా గుర్తిస్తాడు. తన చిన్ననాటి మిత్రుడు భల్లూ 'ఖల్‌నాయక్' గా మారడం పట్ల ఆవేదన చెందుతాడు. అతడ్ని సంస్కరించను తల్లితోసహా బయలు దేరుతాడు. భల్లూ, గంగపై మనసును పెంచుకొన్నా ఆమె తన ప్రేమగూర్చి చెప్పి అతడిని సమాధాన పరుస్తుంది. మానవత్వం చిగురిస్తున్న భల్లూను పోలీసుల కాల్పుల బారినుండి కాపాడి గంగ నేరస్తురాలవుతుంది. తల్లి ప్రేమ, ప్రేయసి కాలేని స్త్రీమూర్తి త్యాగం, వాస్తవ పరిస్థితుల ఆకళింపు భల్లూను కోర్టులో లొంగిపోయేలా చేస్తాయి.

చిత్రంలో యాంటిరోల్‌కు సంజయ్‌దత్ ప్రాణం పోశాడు. సరియైన క్యాస్ట్యూమ్ లేకుండా చింపిరి జుట్టు, మాసిన గడ్డంకు చక్కని నటన జోడించి మార్కులు కొట్టేశాడు. నాయక్ రోల్‌ను జాకీష్రాఫ్ హుందాగా పోషించాడు. ముఖ్యంగా ఫైట్స్‌లో ఇద్దరు హీరోలూ నువ్వా-నేనా అన్నరీతిలో పోటీ పడ్డారు. హీరోయిన్ అయినా చిత్రంలో కుండాల్సిన ప్రాధాన్యత కల్గిన అందాలభరిణ మాధురీదీక్షిత్ నటనతోపాటు ఆటపాటలతో అలరించింది. చిత్రంలో మరో ముఖ్యమైన పాత్ర తల్లిది. వహీదా రహమాన్ తన నటనానుభవాన్నంతా చూపింది. తెలుగు నటి రమ్యకృష్ణ వాంప్ పాత్రలో ఏ తెలుగు చిత్రంలో చూపని విధంగా వళ్లు చూపడానికి పరిమితమయ్యింది. కమలేష్ పాండే మాటలు వేడి వేడిగానే సాగాయి. అశోకమెహతా తన కెమెరాతో సన్నివేశాలకు ప్రాణం పోయగా నిరంతరం కొత్తబాణీల అన్వేషణలో మరో మైలు రాయిని దాటారు సంగీత దర్శక ద్వయం లక్ష్మీకాంత్ ప్యారేలాల్ ఆనంద్ బక్షి పాటల్లో 'నాయక్ నహీ ఖల్‌నాయక్ హైతూ' దేరేఖనా జలేదీసె జానా, పాలకీమే, ఓమా తుజేకో సలాం, మళ్లీ వినాలనిపిస్తాయి. సరోజ్‌ఖాన్ నృత్యంతో పాటలకు మరింత శోభ వచ్చింది. తానే కథ రాసుకొన్న నిర్మాత -దర్శకుడు సుభాష్ ఘాయ్ చిత్రం 20 రీల్ల నిడివి విషయం ఆలోచించి కొంత తగ్గించి వుంటే బాగుండేది.

సినిమా

(9 పేజీ తరువాయి)

పయనించడంలేదేమో అని నాకు తోచింది. కిటికీ గుండా చూస్తే భవంతులు, ఇళ్లకు బదులు గుట్టలు, చెట్లు, పొలాలు కనిపించాయి. "అయ్యో, దేవుడా!" అని ఎవరో ప్రయాణీకుడు అరిచాడు. ఇంతలో "త్వరగా ఈ ఎమర్జెన్సీ ఎక్సిట్‌నుంచి బయటపడండి," అని ఎయిర్‌హోస్టెస్ సూచించింది. అలా బయటకు దూకిన వారిలో నేను మూడవవాడ్ని. విమానం దిగినచోట చూస్తే, నా కళ్లను నేనే నమ్మలేకపోయాను. ఆ ఏడుకొండలవాడే పైలట్ రూపంలో మమ్మల్ని ఆదుకున్నాడు. లేకపోతే మా అందరిగతీ ఏమయ్యేది? మొత్తంమీద ఈ భూమ్మీద నా ఆయువు మరికొంతకాలం ఉందని ఆ బ్రహ్మదేవుడు నా నుదుట రాసినట్లుంది. అంత సురక్షితంగా విమానాన్ని దింపిన ఆ పైలెట్‌కు ఎంత కృతజ్ఞతలు చెప్పినా చాలదు."

జమీన్‌రైతు

సంవత్సర చందా రు 100/-

6 నెలలకు- రు.50/-

విడిప్రతి - రు. 2.00

AHUJA

UNISOUND

అహూజ వారి

మైకు సెట్లకు

స్టీరియో సౌండ్స్

ట్రంక్‌రోడ్-నెల్లూరు.

వరివిత్తనములు

రకం	పంటకాలం
J13	100,105 రో.
IR 20	120 రో.
IET, 1444 (రాశి)	115 రో.
NLR 3049	120 రో.

పై విత్తనములు రెడీగా వున్నవి.

కావలశిన వారు.

పి.డి. రామిరెడ్డి

కనుపర్తిపాడు, నెల్లూరు -4.

31వ నెంబరు బస్సు సౌకర్యం కలదు.

పుచ్చి వసంత్ కుమార్

సప్తమ వర్ధంతి

నీవు మాకు దూరమై పరమాత్మను చేరి అప్పుడే ఏడేండ్లు గడిచింది. నీ ఆత్మకు శాంతిని కోరుతూ నీ మధుర స్మృతులను మరువలేని

పుచ్చి వెంకటశేషయ్య- తండ్రి

పుచ్చి రుక్మిణమ్మ- తల్లి

పుచ్చి విజయకుమార్- సోదరుడు

రామమూర్తినగర్- నెల్లూరు

జననం: 7-6-1965

మరణం: 16-11-1986

సిటీ మెడికల్స్

రాజవీధి- గూడూరు

40 సం. క్రింద స్థాపింపబడి- అనుభవముతో గౌరవ ప్రదముగానున్న మందులషాపు:-

ఋషికేష్- శివానంద మందులు- దంత రక్షపండ్లపొడి- చ్యవన ప్రభ అష్ట వర్గంతో కూడినది- ఇంకా వారి దివ్య ఔషధములన్నీ దొరకును. వెటర్నరి(Veterinary) కోళ్ళు, పశువుల మందులు దొరకును. అనుభవము గడించిన, మంచి సలహా ఇవ్వగలము.

ఆవుల కొండయ్య

ప్రొప్రయిటర్

నాకు సహాయపడిన మహాను భావులెందరో వారందరికి కృతజ్ఞతా పూర్వక నమస్కారములు

D.C.

గుండె జబ్బుల క్లినిక్

జర్మనీ మరియు లండన్ నందు శిక్షణ పొంది, అపోలో హాస్పటల్ మద్రాస్‌లో పనిచేస్తున్న

డా. ఎం. విజయ్ కుమార్, M.D., D.M. (AIIMS, New Delhi)

గారు ప్రతి నెల 2 మరియు 4 వ శనివారములలో సాయంత్రం 2.30 మరియు 6.30 మధ్య డయాబటిస్ క్లినిక్, 16/1026, పొగతోట, నెల్లూరులో గుండె జబ్బు రోగులను పరీక్ష చేయుదురు.

అపాయింట్‌మెంట్‌కు సంప్రదించండి

Dr. S. Satyanarayana Murthy

డయాబటిస్ క్లినిక్, పొగతోట, నెల్లూరు.

Phones: 26892. 28579.

కావలెను

రిసెప్షనిస్టు & సెక్రటరి (Female)

సంస్మరణ...

ఏనుగ రామమ్మ గారు

స్వర్గీయ ఏనుగ వెంకట నరసారెడ్డి గారి సతీమణి

మరణం: 1942 సం. కార్తీక పౌర్ణమి

వారిని సంస్మరిస్తూ

- కుటుంబసభ్యులు



స్మృతి





దొడ్ల నారప రెడ్డిగారు

(ప్రముఖ మైకామైనర్- గూడూరు- నెల్లూరు జిల్లా)

ప్రశాంతంగా ప్రకృతి ఒడిలో కేగి 1-12-1993 తేదికి మూడు వసంతాలు కావస్తున్నది.

మాన్యులైన వారి మమతలకు
జ్ఞాపక చిహ్నాలైన మేము అనునిత్యం
వారిని స్మరించుకుంటూ.....

దొడ్ల సరోజనమ్మ - భార్య
డా. ఎన్. ఉషాకిరణ్,
శ్రీమతి ఎమ్. శోభారాణి - కుమార్తెలు

దొడ్ల సుకుమార్ రెడ్డి - కుమారుడు
డా. ఎన్.ఆర్. సాయికుమార్ రెడ్డి,
ఎం. రవీంద్రనాథ్ రెడ్డి - అల్లుళ్లు

మరియు మనుమలు, మనుమరాండ్రు

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. OFFSET Printing at Nayagara Paper Products (India) Ltd.,